# ఆంధ్రసచిత్రవారపత్రిక



10-11-78
75 పైసలు




వేలాది పాఠకుల
అభిమానం
పొందిన
పత్రిక
నవల
కథలు
మినీ కథలు
సీరియల్స్
కదంబం
కళా ప్రపూర్ణ లత
★ మిసెస్ కోకిల (పూర్తి నవల)
★ బోనస్ బుక్ 'ప్రేమలూ-నేరాలు'
★ కాంచన కుసుమం
(పొరుగువారి నవల)
అఖిలన్ (తమిళం)
★ బహుమతి పొందిన మినీ కథలు
మీ అభిమానాన్నీ తప్పక పొందుతుంది

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]

శుక్రవారం : 10-11-'78
కాళయుక్తినామ సం. కార్తీక శు. విదియ
సంపుటము 72 : సంచిక 9

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


అట్టమీద బొమ్మ :
'కే డి. నం. 1' లో
రామారావు, జయసుధ

**కథలు :**

బొమ్మ ... 7
(బహుమతి పొందిన కథ)
భోజనం ... 36
(బహుమతి పొందిన కథ)

**సీరియల్ కథలు :**

రాగద్వేషాలు ... 14
అకరణ—వ్యామోహం ... 30

**వ్యాసాలు, శీర్షికలు :**

మనలో మాట, ఉత్తరాలు - 6, లోకం పోకడ, డాక్టర్ సలహాలు - 12, ధర్మ సందేహం-18, ఏ.వి.జి. పేజీ-19, సినిమా-26, బొమ్మల మహాభారతం-34, వారఫలం-46, ఫాలాక్షుని డైరీ - 48, హైదరాబాద్ నోట్‌బుక్-50.

# దగ్గు గప్‌చిప్

**వచ్చేసింది**
**నమ్మకమైన మందు**
**కొత్త ప్యాక్‌లో**




గ్లైకోడిన్ ఆలాంటి, ఇలాంటి మామూలు దగ్గు మందుకాదు. భారత దేశంలో దగ్గు చికిత్సకోసం వాడే మందులలో దీనిది ప్రథమ స్థానం.

**గ్లైకోడిన్ అన్ని రకాలైన దగ్గులనుంచీ శమనాన్నిస్తుంది.**

- మెదడులో, దగ్గాలని అనిపించే కోరికను కలుగనివ్వదు.
- ఛాతీలో, పట్టుకునేలాంటి అసౌకర్యాన్ని దూరంచేసి విశ్రాంతినిస్తుంది.
- గొంతులో, గరగరలాడటంనుంచి ఉపశమనం ఇస్తుంది.
- ఊపిరితిత్తుల్లోన్చి, కఫాన్ని బయటకు తెచ్చేస్తుంది.

**బాధపెట్టి, అసౌకర్యపరిచే అన్ని రకాల దగ్గులనుంచి శమనానికి గ్లైకోడిన్‌ని విశ్వసించండి.**

Alembic

ఆలెంబిక్—డాక్టర్లకు వీరి మందులపై విశ్వాసం ఉంది.

## గ్లైకోడిన్ దగ్గుల్ని తగ్గించడంలో భారతదేశంలో ముందడుగు.

everest/78/ACW/236-U

# మనలోమాట

ఈ వారంతో దీపావళి కథల పోటీలో సంపాదకుని ఎన్నికలో ఒక్కొక్కటీ రు. 600 లు చొప్పున బహుమతి పొందిన అయిదు కథల ప్రచురణ పూర్తి అయింది.

ఇప్పుడు ఈ అయిదు కథలలో పాఠకులు ఉత్తమ కథను నిర్ణయించవలసి ఉన్నది.

ఈ దిగువ యిస్తున్న బ్యాలట్ పత్రాన్ని మీకు నచ్చిన ఒకే ఒక కథ పేరుతోనూ, మీ పూర్తి చిరునామాతోనూ నింపి మాకు 25-11-'78 లోగా గానీ, సరిగ్గా ఆనాటికి గానీ అందేలా పంపండి... ఈ బ్యాలట్‌లో ప్రథమ స్థానాన్ని పొందిన కథకి రు. 600 లు బహుమతి లభిస్తుంది.

బ్యాలట్‌లో ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన కథలకి ఆ 'వరుస'లో రు. 500 లు, రు. 400 లు అదనపు బహుమతులు లభిస్తాయి! తతిమ్మా రెండు కథలకీ కూడా ఒక్కొక్కదానికీ రు.250లు వంతున కన్సొలేషన్ బహుమతులు అందుతాయి. మొత్తం మీద ఈ ఐదుగురు రచయితలకు కూడా అదనపు బహుమతులు ఉంటాయన్న మాట!

## వ్యాస రచన పోటీ

ఇంతేగాక బ్యాలట్‌లో పాల్గొంటున్న పాఠకులను ప్రోత్సహించే నిమిత్తం ఈ కథలమీద వ్యాసరచన పోటీ కూడా పోయినసారి లాగానే నిర్వహిస్తున్నాము.

దీపావళి కథలు ఐదింటిమీదా కలిపి చిన్న వ్యాసం 800 అక్షరాలు దాటకుండా వ్రాయండి. దానితో పాటు మీకు బాగా నచ్చిన కథపేరు వ్రాసి మీ చిరునామాతో నింపిన బ్యాలట్ పత్రాన్ని జతచేసి— కవరులో పెట్టి— కవరు మీద **దీపావళి కథలపై వ్యాస రచన పోటీ, సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3** అన్న చిరునా మాకు 25-11-'78 లోగా అందేలా పంపండి.

మాకు అందిన వ్యాసాలలో ఉత్తమ వ్యాసానికి రు. 250 లు బహుమతిగా యిస్తాము. ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎన్నుకోబడిన వ్యాసాలు మరి రెండింటికి వరుసగా రు.150లు, రు. 100 లు బహుమతులుగా అందచేస్తాము.

పాఠకుల సౌకర్యార్థం దీపావళి కథల పేరు యిక్కడ యిస్తున్నాము

★ కర్త-కర్మ-క్రియ

★ అన్వేషణ

★ ఒంటిగీత బొమ్మ

★ బొమ్మ

★ భోజనం

ఈ పోటీలోనూ, బ్యాలట్‌లోనూ పాఠకులు విరివిగా పాల్గొంటారని ఆశిస్తున్నాము.

---

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

**బ్యాలట్ పత్రం** ముగింపు తేదీ 25-11-'78.

నాకు నచ్చిన దీపావళి కథ

"....................................................."

పంపిన వారి పూర్తి పేరు ....................................................

చిరునామా ....................................................

....................................................

వ్యాసం ఉంది/లేదు

---

## ఉత్తరాలు

### ముఖచిత్రం

20-10-78 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం—జగన్మేలు కలకత్తా కాళీమాతా దేవీ చిత్రము కనుల వైకుంఠము — తెలుగువారి పత్రిక ప్రపంచమునందే పవిత్రముముఖచిత్రమువుండటము నా జీవితమున చూచుట — ఇదే మొదటిసారి అనుకుంటాను. నవరాత్రి గొప్పతనము నేటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రము దర్శనము ద్వారా పరవశము కల్గించినది. మీకు ధన్యవాదములు. ఎందరో గొప్ప దేవతలున్నారు. వారిని గూడా ముఖచిత్రములుగా దర్శనము కల్గ జేయగలరని ప్రార్థన—

ఎం. రామచంద్రఅప్పారావు, [మదరాసు.]

13-10-78 తేదీలో వెలువడిన సంచికపై "శ్రీవిద్య" ముఖచిత్రం బాలాబాగున్నది. ఐక్య ఒడలు—ఒడలు ఐక్య ఆగుట అనుటకు "దీర్ఘ సుమంగళీభవ" కథ ఒక నిదర్శనము. కథబాలా బాగున్నది ప్రియబాంధవిగార్కి నా అభినందనలు. సీరియల్ "రాగద్వేషాలు" నాకు బాగా నచ్చినది. మొత్తంమీద పత్రిక చాలా ఆకర్షణీయముగా వున్నది.

పెద్దింటి ఇందిరాదేవి, (శ్రీరంగపట్నం)

### సీరియల్

20-10-78 తే. దసరా సంచిక ముఖచిత్రంగా కలకత్తా దుర్గను చూచి మేము తరించాము. రాగద్వేషాలు, నగంలో ముగింపు సీరియల్ కథలు చాల ఇంటరెస్టింగ్‌గా ఉంటున్నవి. కథలు కూడ బాగుగనే ఉన్నవి. కార్టూన్స్ పరవాలేదు. కె. రామలక్ష్మిగారి "ప్రశ్నావళి" శీర్షిక బాగున్నది

మల్లాది రమేష్‌బాబు, విఠల్‌బాబు
శ్యామ్‌ప్రసాద్, రాజశేఖర్, చంద్రమోహన్
[నెల్లూరు.]

దీపావళి కథలపోటీలో బహుమతిపొందిన కథ

# బొమ్మ



"మనం యీ రోజు ఇల్లాట ఆడుకుందాము. మరి నాకేమో యిద్దరు పాపలు, నీకు వీళ్లిద్దరూ పాపలు. నీకేమైనా కావలసివస్తే నీ పాపలను మా యింటికి పంపాలి, నాకేమైనా అవసరమైతే నా పాపల్ని నీ యింటికి పంపుతాను.

అంతేగాని నీవు మాత్రం మా యింటికి ఎంతో అవసరమైతేనే రావాలి సుమా! ఏం? నేనూ అంతే"

ఆఖరి మాటలతో నాకు ఫక్కున నవ్వొచ్చింది. ఆ పిల్లల అమాయకపు తెలివితేటలకు, వారి మాటలకు నాకేగాదు ఎవరికైనా నవ్వొస్తుందనిపిస్తుంది. నేను మా వారిని ఆఫీసుకు పంపి, భోజనం చేసి పడక గదిలో మంచంమీద పడుకుని కిటికీలో నుండి చూస్తున్నాను. ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల వయసుగల పిల్లలు కిటికీ దగ్గరున్న చెట్టు క్రింద చేరి ఆడుకుంటున్నారు నాకు రోజూ యీ టైమ్‌లో మంచంమీద చేరి వాళ్ల ఆట చూడటం వాడుకా, వేడుకా అయింది. ఇలా చూస్తుంటే 'నిజంగా పిల్లల తత్వాలోగాని, చేష్టల్లోగాని ఎంత సహజత్వం వుంది!' అనిపిస్తుంది. అన్నిటికీమించి వాళ్లలోవున్న అమాయకత్వం నన్నెంతో ఆకర్షించింది. అందుకే క్రమం తప్పకుండా ప్రతిదినం వీళ్ళ ఆట చూడటం అలవాటైంది నాకు.

ఈ రోజు ఆట చాల యింట్రెస్ట్‌గా సాగుతున్నట్లనిపించింది. ఒకనమ్మాయి యిద్దరమ్మాయిలను, ఇంకో అమ్మాయి మరింకో యిద్దరమ్మాయిలను తీసుకుని వేరు వేరుభాగాలలో చిన్నగా యిసుకతో యిండ్లలాగా తయారు చేసుకుని ఆట ప్రారంభించారు

**రూ. 600 లు**
**బహుమతి పొందిన కథ**

"అబ్బబ్బ! ఏం పిల్లలు బాబూ, వంటయ్యేదాకా గూడ ఓపిక పట్టరు. కాసేపాగండర్రా" అంటోందొకమ్మాయి వంట చేస్తున్నట్లు నటిస్తూ.

"మేమేం చేశాము?" అని పిల్లలు అడుగుతుంటే, "అదికాదర్రా, మీరు అల్లరి చేస్తున్నట్లు, నేను మిమ్మల్ని కేకలేస్తున్నట్లన్నమాట. మనింట్లో అమ్మా వాళ్ళు మనల్నిలాగే కేకలేస్తారుగదా... ఊఁ, రండి రండి అన్నమైంది పెడతాను" అంటూ నాలుగాకులు పోగేసుకుని వాటిల్లో అన్నంలాగా వడ్డించి, అచ్చు తల్లి పిల్లలకు అన్నం పెడుతున్నట్లుగానే వడ్డిస్తూ, 'క్రింద మెతుకులు పడకుండా తినండి' అంటూ మందలించసాగింది. ఆ తర్వాత 'ఎదురింటి పిల్లలతో ఆడుకోపొండ'ంటూ పంపేసింది.

కాసేపయ్యాక ఎదురింటి పిల్లలతో కలిసిరాగా, ఆ పిల్లలతో 'సాయంత్రం మీ అమ్మను నా యింటికి రమ్మన్నానని చెప్పండి' అని ఎదురింటమ్మాయిని పిలిపించుకుంది. ఆ అమ్మాయి రాగానే, "ఇపుడు నేను నిన్ను కాఫీ త్రాగమంటాను, నీవు 'వద్దులెండి' అనాలి" అంటూ రెండు గ్లాసుల్లాగా తయారు చేసుకున్న వాటిలో కొన్ని నీళ్ళుపోసి అందిస్తూ, 'కాఫీ తాగండి' అందా యింటమ్మాయి. అవతలమ్మాయి 'వద్దండి, వద్దండి త్రాగే వచ్చాను' అంటోంది.

వాళ్ల అమాయకపు చేష్టలకు నాకు నవ్వాగడంలేదు. 'ఇంత వయసొచ్చినా,

# బొమ్మ

క్రొత్తగా పెళ్ళైన నాకు గూడ యింటికి వచ్చిన అతిథుల నెలా మర్యాద చేయాలో సరిగా తెలియదే, పిల్లకింత బాగా ఎలా తెలిసొచ్చిందా!' అనాశ్చర్య మేసింది. ఇంతలో పెద్దవాళ్ళు కేకలేయటంతో ఆరోజు ఆట బంద్ చేసి ఎవరిండ్లకు వారెళ్ళిపోయారు.

* * *

మళ్ళీ మరునాడు అదేసమయానికి వచ్చి చెట్టుక్రింద చేరారు పిల్లలు. "ఈరోజు మనం పెళ్ళాటలాడుకుందాం. మాయింట్లో ఆడబొమ్మ, మీ యింట్లో మగబొమ్మ, ఈ రెండు బొమ్మలకు పెళ్లి చేద్దాం" అంటూ ప్రారంభించారు. ఎలా గుర్తు వచ్చిందో యేమో, ఒకమ్మాయి చేతిలో బరిణ లాంటిది తీసుకుని గబగబా కిటికీ దగ్గరకు వచ్చి, "ఆంటీ మా యింట్లో బొమ్మల పెళ్ళి జరుగుతోంది తప్పక రండం"టూ ఆహ్వానించి వెళ్ళిపోయింది. 'అలాగే' అని నేను కిటికీలో నుంచే చూడ సాగాను.

అచ్చు పెద్దవాళ్ళు పెళ్ళిచేసే విధంగానే చిన్న చిన్న ఆకులతో పందిరిలాగా వేసి, అందులో పెళ్ళి చేయటం మొదలెట్టారు. ఆడపెళ్లివారు మగబొమ్మ కాళ్ళను పళ్ళెం లాంటి దానిలో పెట్టి కాళ్ళు కడిగి ఆ నీళ్ళను వారి తలలపైన చల్లుకున్నారు. నేను నవ్వుకుంటూ వారు చేసే ప్రతి పనీ శ్రద్ధగా చూస్తున్నాను. తర్వాత తాళికట్టు అంటూ మగపెళ్ళివారు ఆడబొమ్మకు తాళి కట్టారు. ఆ తర్వాత రెండు డబ్బా మూతలలో యిసుకపోసి, రెండు బొమ్మల చేత తలంబ్రాలలాగా పోయించారు.

పెళ్ళయిందనిపించి, కానుక లివ్వాలని అంటూ సిగరెట్ పాకెట్ ముక్కలు, చిన్న చిన్న ప్లాస్టిక్ సామాన్లు చదివించారు. ఆ వేడుక నాకు మరింత సరదాగా అనిపించి, నిజంగా రెండు రూపాయ నోట్లను విడి విడిగా, ఒకమ్మాయినిపిలిపించి రెండు బొమ్మలకు యివ్వమన్నాను.

"అరె! నిజంగా డబ్బా, వద్దు ఆంటీ మేము వూరికే ఆడుకుంటున్నాము" అని ఆ అమ్మాయి తీసుకో. నిరాకరించగా, 'పరవా లేదు, వుంచుకుని బొమ్మల పేరుతో ఏమైనా కొనుక్కోండి' అని చేతిలో నొక్కి

## దీపాల మాల

\- సుచంద్ర

దీపాల మాల వెలిగె
మురిపాల వేలలా
అనురాగ హేలలా
అసమాన, అన్యాయ
అక్రమార్జనల తమసు నిర్మూలింప;
మనసు చిగురొత్తింత.
నరక రూపము నిండెత్తిన
ప్రతినరుని పొగరు కతలను పరిమార్చ
దీపాల మాల వెలిగె; జయకరక రాసి వెలిగె.
అవినీతి అంధజగతి తొలగె,
మరచిపోయిన మానవత మొలకలెత్తించ
సమత మమతల నవలోకపు దారి కాన
జ్ఞానదీపాల వెలుగున ప్రతియొకరు
జాగృతినీయ
దీపాల మాల వెలిగె
మురిపాల వేల సాగె.
మనిషిని మనిషిగ మార్చి
ఋషికల్పుగ జేయునట్టి
దివ్యదీపాల మాలికలకు వందనము;
అభివందనము

పెట్టి పంపాను. తర్వాత విందు భోజనాలు గూడ అయినాయనిపించి, ఆ రోజుతో ఆట ముగించి వెళ్ళిపోయారు.

ఇలా రోజుకో ఆట ఆడుతుంటారా పిల్లలు.

* * *


ఈ రోజెందుకో పిల్లలు ఆటకురాలేదు. వాళ్ళకొరకు ఎదురు చూసి చూసి, చివరకు ఓపిక నశించి బయటకు వచ్చి ఒకమ్మాయిని పిలిపించి కారణమడగ్గా, వాళ్ళు యీ దినం 'ఎగ్జిబిషన్' చూడటానికి వెళుతున్నారట. అందుచేత ఉదయాన్నుండి ఆటకు రాలేకున్నారు. అప్పుడు నాకు జ్ఞప్తికి వచ్చింది. ఈ వూర్లో ఎగ్జిబిషన్ వచ్చి వారం రోజులైంది. 'చాల బాగుందని, అందులో ఎన్నెన్నో క్రొత్తవి, వింతైనవి బొమ్మలూ, ఆటవస్తువులు చాల వున్నాయని చూసిన వారంతా అంటున్నారు. 'ఏనా రాత్రి ఎగ్జిబిషన్‌కు వెళ్ళడానికి యిప్పటి నుండే ఆట మానేసి యింట్లో వుండిపోవటమెందుకో?' అనుకుంటూ నేను గూడ సాయంకాలానికి త్వరత్వరగా వంట చేసి

మా వారు రాగానే వారితో మాట్లాడి, ఒప్పించి మేముగూడ ఎగ్జిబిషన్ చూడటానికి వెళ్ళాము.

నిజంగానే ఎగ్జిబిషన్‌లో చాల వింతైన వస్తువులున్నాయి. కూరగాయలు తరిగే సామాన్లు, బొమ్మలు, గాజులు, ప్లాస్టిక్ సామాను, పర్సులు, లెదర్ బాగ్‌లు, వైర్ బాగ్‌లు, బట్టలు, చీరలు యింకా అనేకం విడివిడిగా టెంట్స్‌లలో లైట్ల కాంతికి జిగేలుమంటూ మెరిసిపోతున్నవి. చూస్తుంటే అన్నీ కొనేద్దామా అనసిపిస్తున్నది. అప్పటికే మేము చాల వస్తువులు కొన్నాము నేను గాజులు, కూరగాయలు తరిగే వో సాధనమూ, ప్రింటెడ్ పెయింట్ చీరొకటి, వో వానిటీ బాగ్ తీసుకున్నాను. మావారు గూడ వో సిగరెట్ లైటరు, క్రొత్త రకం బెల్టు, నాలుగు బనియన్లు, హాండ్ కర్చీఫ్‌లు అవీయివీ కొ రు. ఇవన్నీ మోసుకోవటానికి వో పెద్ద వైర్‌బాగ్ కొని అందులో నింపుకున్నాము. ఇలా కావలసినవన్నీ తీసుకుని తిరుగుచుండగా, ఒకచోట మమ్మల్ని అమితంగా ఆకర్షించిందో వింతైన బొమ్మ.

ఆ బొమ్మ చాల తమాషాగా వుంది. మరీ అంత పెద్దగాను, చిన్నగాను లేకుండా సమసైజులో వుంది. ఆ బొమ్మకు వేసిన డ్రెస్ ఎవరెలా అనుకుంటే అలాకనిపిస్తోంది. ఒకసారి గౌనులోను, మరోసారి స్కర్ట్‌లోను, ఇంకోసారి చీరలోను కనిపిస్తున్నది దానికి వెనుక వైపు 'కీ' ఆన్ చేయగా అది (ఆ బొమ్మ) అన్నిపనులూ చేస్తుంది. పళ్ళుతోమటం మొదలుకొని, వంట చేయటం, తినటం, త్రాగడం, కడగటం, డాన్స్ చేయటం మొదలైన పనులన్నీ ఆ బొమ్మే చేస్తుంది. దానిని వో గాజు కేస్‌లో వుంచారు. ఎన్నో బొమ్మలు యిలా 'కీ' యిస్తే ఒకేపని చేయటం మాత్రం చూశానుకాని, యిలా అన్నిపనులూ ఒకేబొమ్మ చేయగా చూడటం యిదే ప్రథమం. ఆ బొమ్మ చాల మందిని ఆకర్షిస్తోంది. ఎగ్జిబిషన్‌లో సగభాగం చాలసేపు ఆ బొమ్మ దగ్గరే గడిపేస్తున్నారు.

నాకెలాగైనా ఆ బొమ్మను కొని యింటికి తీసుకెళ్ళాలనిపించింది. వెంటనే ధాని ధరడిగించాను. పాతిక రూపాయలన్నారు. మా వారికి చెప్పి పర్సు తీస్తుండగా పదిహేను రూపాయలకన్న ఎక్కువ లేదు. ముందే చాల వస్తువులు కొన్నందులకు డబ్బంతా అయిపోయింది. ఇప్పుడా బొమ్మ కొనాలంటే పది రూపాయలు ఎక్కువ కావాలి. ఎలాగ? అనాలోచిస్తున్నాను. నా దగ్గరున్న వస్తువులు చూస్తే సరికి కోపంగా వుంది. 'అవన్నీ కొనకముందే యీ బొమ్మ నెందుకు చూడలేదా?' అని



వస్తు నేను కాసేపు తిట్టు కున్నాను. ఎందుకో యీా వస్తువులన్నీ గూడ ఆ బొమ్మకు సాటిరావనిపించింది. ఇలా ఆ బొమ్మ కొరకు నాలో నేను మథనపడుతుండగా, మా వారు నా బాధ చూడలేక 'రేపు మళ్ళీ వచ్చి నేని బొమ్మను తీసుకు వస్తాను' అని సర్దిచెప్పి నన్నింటికి తీసు కెళ్ళారు.

ఇంటికి వెళ్ళింతర్వాత గూడ నాకారాత్రి సరిగా నిద్ర పట్టలేదు. మనసంతా ఆ

బొమ్మపైనే నిమగ్నమైంది. ఏప్పుడు తెల్లారి, మళ్ళీ ఎప్పుడు రాత్రవుతుందా? మావారు ఎప్పుడు ఎగ్జిబిషన్‌కు వెళ్ళి ఆ బొమ్మను తీసుకు వస్తారా? అని ఆతురతగా ఎదురు చూడసాగాను.

తెల్లారింది. గబగబా కాఫీ టిఫిన్లు ముగించి, వంటచేసి, మావారిని ఆఫీసుకు రెడీచేసి, 'సాయంత్రం మరచిపోకుండా త్వరగా రండం'టూ హెచ్చరించి పంపాను. ఆ తర్వాత నేను భోజనంచేసి, నాదినచర్యకు భంగం కలగకుండా పడకగదిలో మంచం మీద చేరి కిటికీలోకి తొంగి చూశాను. చిత్రం! రోజూ చెట్టు క్రింద చేరి ఆడుకుంటున్న పిల్లలు, నిన్నటిదినం నేను ఎగ్జిబిషన్‌లో చూసి వచ్చిన బొమ్మతో ఆడుకుంటున్నారు.సందేహంలేదు. అదినేనుచూసి వదిలేసి,యీరోజుయింటికి తెచ్చుకుందామను కుంటున్న బొమ్మే. ఆ బొమ్మతో పిల్లలు ఆడుకుంటుంటే చూడముచ్చటగా వుంది. నా ప్రియమైన బొమ్మను యిలా యింత త్వరగా, యింత దగ్గరలో, అదీ నాకు బాగా అలవాటైన పిల్లల దగ్గర చూడటం ఆశ్చర్యమేసింది.ఏమైతేనేం యీబొమ్మతో రోజూ వీళ్ళెలా ఆడుకుంటారో చూడాలన్న సరదా ఎక్కువైంది.

ఆ బొమ్మను తీసుకున్న వాళ్ళంతా "మా పాప, మా పాప" అంటూ ముద్దు పెట్టుకోవటం, దానికి స్నానం చేయించటం, పౌడర్ వేసి బొట్టూ కాటుకా పెట్టటం, నిద్రబుచ్చటం—యిలా పెద్దవాళ్ళు పిల్లలకు చేసే పనులన్నీ క్రమం తప్పకుండా విరిగా చేసేవారు. ఇవన్నీ అంత శ్రద్ధగా ఆలకించి, అలాగే ఆచరిస్తున్న వారి తెలివిని మెచ్చుకో లేకుండా వుండలేకపోయాను. ఏమైతేనేం నాకు దక్కకపోయినా, యిలానాకు దగ్గరలో యీ పాపల చేతులలో ఆడుకో బడుతున్న బొమ్మను రోజూ చూసుకుంటూ తృప్తి చెందసాగాను.

*　　*　　*

ఈరోజు ఆదివారం. మా వారు తన ఫ్రెండెవరో మమ్మల్నిరువుర్నీ రమ్మన్నాడని వుదయమే నన్ను తీసుకెళ్ళారు. వాళ్ళింట్లోనే భోజనంచేసి మళ్ళీ సాయంకాలం వస్తామని చెప్పారు. 'అయ్యో యీ దినం ఆటచూడనే' అన్న బాధెక్కడో మనసులో కలుక్కుమంది: ముఖ్యంగా ఆదివారం చాల మంది పిల్లలు చేరి, మరింత సందడిగా వుంటుంది.కాని తప్పనిసరికాబట్టి ఈ ఆదివారం మాత్రం ఆట చూడటానికి తిలోదకా లర్పించి మావారితో కలిసి వాళ్ళ ఫ్రెండింటికి వెళ్ళిపోయాను. ఎందుకో నేను వెళ్ళిన యింట్లో వారు ఎంతో మర్యాదగా మాట్లాడుతూ, చాల ఆప్యాయంగా చూస్తున్నా, నాకు మాత్రం అక్కడ ఎక్కువసేపు వుండాలనిపించలేదు నా మన సంతా యింటి దగ్గర చెట్టుక్రింద చేరి ఆడుతున్న పిల్లలపైన, బొమ్మపైనే వుంది. 'ఎపుడెపు డింటికి వెళ్ళి బొమ్మను చూస్తానా' అననిపించ సాగింది.


సాయంత్రం నాల్గింటికి యిల్లు చేరాము. ఇంటికి వెళ్ళేసరికి, యింటి ముందు చాల మంది పిల్లలు చేరారు. కాని రోజూ జాలీగా, తమాషాగా నవ్వుతూ ఆడే పిల్లలు దిగులుగా ముఖాలు వ్రేలాడదీసుకుని ఏడుస్తున్నారు. విషయమేంటో కనుక్కుందామని దగ్గరగా వెళ్ళేసరికి, వాళ్ళముందు ఓ చిన్న చెక్క పలక మీద రోజూ వాళ్ళాడుకుంటున్న బొమ్మను శవంలా పరుండ బెట్టారు. కాని దాని (ఆ బొమ్మవి) కాళ్ళు, చేతులు విడి విడిగా విరిగి పడున్నాయి. ఆ రూపంలో బొమ్మను చూసేసరికి నాకు చాల బాధేసింది. వెంటనే 'ఎందుకిలా చేశారు? ఎందు కేడుస్తున్నారు?' అనడిగాను.


! అప్పుడసలు విషయం బయట పెట్టారు వారు.

"అదికాదు ఆంటీ, మరే. యీ రోజు 'చావాట' ఆడుకుందా మనుకున్నాము."

"ఏమిటీ? చావాటా! ఛఛ అదేంమాట. ఎవరు చెప్పారు మీకు యిలా ఆడుకోమని?" అంటూ కోపంగా చూశాను వాళ్ళవైపు.

వాళ్ళు ఏమాత్రం జంకు లేకుండా, "మొన్న మా వెనుకింట్లో చిన్న బాబు చనిపోయినపుడు యిలాగె పడుకోబెట్టి స్నానం చేయించి, యిలా గుడ్డ కట్టి చెక్క మీద పండబెట్టి ఏడ్చారు. అందుకే మేము గూడ అలాగె చేద్దామని, బొమ్మ చచ్చిపోయిందని, దానిని పనిచేయకుండా పండ బెట్టి, దానికున్న బట్టలు విప్పేసి, మేమంతా కలిసి దానికి స్నానం చేయించి యీ గుడ్డతో (ఓ పాతగుడ్డను చూపించి) ఆరోజు బాబుకు చుట్టినట్టుగా చుట్టబోగా యీ బొమ్మవి కాళ్ళూ చేతులూ విరిగిపోయాయి ఆంటీ" అంటూ మళ్ళీ ఏడవసాగారు. వారి అమాయకత్వానికి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. అంత కంటె ముఖ్యంగా వాళ్ళ ఆట ప్రకారం బొమ్మ చనిపోయినందుకు ఏడుస్తున్నారో లేక బొమ్మ విరిగిపోయినందు కేడుస్తున్నారో నాకు బోధపడలేదు. బొమ్మ విరిగిపోయి నందులకు బాధ పడుతూ నేనూ వారితో శృతి కలిపాను.






# డాక్టరు సలహాలు

**కె. వి. జి. అనంతపురం**

నాకు 1 సంవత్సరము క్రిందట జ్వరంవచ్చి పొత్తికడుపు తొడల మధ్య నరం ఉబ్బింది. నొప్పిలేదు. అదిపోవటానికి ఏమి చెయ్యాలి.

మీరు చెప్పిన లక్షణాలను పరిశీలిస్తే అది ఫైలేరియల్ లింఫ్ అడినైటిస్ అనిపిస్తున్నది. అంటే ఫైలేరియాలయొక్క అంశముతైనసూక్ష్మ క్రిమి ఫైలేరియాలు. ఈలింఫ్ గ్రంథులలో అడ్డు పడటం వలన ఇలా జరుగుతుంది.

దీనికి యూనికార్బసాన్ ఫోర్ట్ మాత్రలు రోజుకి రెండు వంతున వరుసగా 4 రోజులువాడి ఒకవారం తర్వాత తిరిగి 4 రోజులపాటు వాడితే మంచిది అయితే ఇవి ఆ గ్రంథి సైజు పెరగకుండా కాపాడగలవు గాని పూర్తిగా మాన్పటం కష్టం.

**ఎ. కె. కె. విజయవాడ**

నేను ఎక్కువగా జలుబు, తుమ్ములతో బాధపడుతూ వుంటాను. చాలా మందులు వాడాను. దీనికి నివారణోపాయము ఏమిటి? పుట్టబోయే పాపకు ఈజలుబువస్తుందా? ఇది "ఆస్తమా"నా?

గాలిలో దుమ్ము, ఇతర రేణువులు, సూక్ష్మ క్రిములు, హానికైన వాయువులు. వాతావరణము లోని మార్పులు, పోషక పదార్థాల లోపం, అలసట, మానసిక ఆందోళన తరచూ జలుబు చేయటానికి కొన్ని ముఖ్యకారణాలు. వీటిలో శరీరానికి పడని వస్తువులవల్ల వచ్చే మార్పులను అలర్జీ అంటారు. మీకువున్నజలుబుకి "ఆస్తమా"కు సంబంధములేదు. మీ పుట్టబోయే పాప గురించి మానసిక ఆందోళన పడటం అనవసరం.

**కె. ఎస్. కె. సికింద్రాబాద్**

నాకు రెండు సంవత్సరములుగా నోటిలో ఉప్పగా నీరూరటం, తరచు ఆకుపచ్చనిరంగులో వాంతులు అవటం జరుగుతోంది. కొన్నిసమయా లలో స్పృహ తప్పటం కూడా జరుగుతోంది.

కాలేయములో పుత్పత్తి అయ్యే పైత్యరసము చిన్నప్రేవుల మొదటి భాగంలోనికి విసర్జింపబడుతుంది. కడుపులో "అల్సర్స్" వున్నప్పుడు జీర్ణ కోశములో ద్వారబంధము ఏర్పడినప్పుడు ఈ పైత్యరసము వాంతులు అవటం జరగవచ్చును.

మీ జీర్ణకోశమును "బేరియమ్ మీల్ ఎక్సరే" తీయించండి. దానిలోని ఫలితాలని బట్టి మీకు వైద్యం నిర్ణయించాలి.

ఎక్కువగా పాలు, మజ్జిగ తీసుకోవటం మంచిది. కారము, పులుపు క్రొవ్వు పదార్థములు వాడకూడదు.

—డా॥ కె. వెంకటేశ్వరరావు ●

సీరియల్

# రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

*(గత సంచిక తరువాయి)*

***జరిగినకథ 14:*** లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు యిచ్చుటకు ఆమె అత్త మామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కలిగిస్తుంది. హనుమంతరావుగారు ఇందిరకి వేరే సంబంధాలు చూస్తుంటారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకు ఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు. కాపురానికి కావలసిన అన్ని వస్తువులూ ఇచ్చి, ఇందిరను అత్తవారింటికి పంపుతారు. దురదృష్టవశాత్తు తుఫాను బీభత్సంలో తల్లిదండ్రులను కోల్పోయిన అల్లుడ్నీ, కూతుర్నీ తనింటికి తెస్తారు రావుగారు. ఇందిర తండ్రిని ఒంటరిగా వదిలివేసి ఆనంద్‌తో అమెరికా వెళ్ళిపోతుంది. 'నాన్సీ' స్నేహితుని భార్య అని చెప్పి యిందిరను ఆమె యింటికి చేరుస్తాడు. నాన్సీ, ఆనంద్‌ల ప్రవర్తనను ఏవగించుకున్న ఇందిర, వేరే ఇల్లు చూడమని శ్రీకర్‌ని అర్థిస్తుంది. నాన్సీ తన భార్యేననీ, ఇందిర ఆమెకు ఊడిగం చేయక తప్పదని చెప్పిన ఆనంద్‌ను ద్వేషించి బయటికివచ్చేస్తుంది ఇందిర. శ్రీకర్—ఇంటికి వచ్చిన ఇందిరకు, శ్రీలతతో తనకు ఎలా వివాహం జరిగిందీ వివరిస్తుంటాడు. అమెరికాలోని ఒక వ్యక్తి శ్రీలతను ప్రకటనద్వారా వివాహమాడి ఎట్లా మోసం చేసిందీ శ్రీకర్ ఇందిరకు చెప్తాడు. కంప్యూటర్ కోర్సులో చేరిన కొన్నాళ్ళకు తాను గర్భవతినని తెలుసుకొని 'అబార్షన్' చేయించు కోవాలనుకున్న ఇందిరను వారిస్తారు శ్రీకర్, శ్రీలతలు. పుట్టింటికి రమ్మని తండ్రి వ్రాసిన ఉత్తరం చూసుకొని ఏట్లా తేల్చుకోలేని స్థితిలో ఉంటుంది ఇందిర.

వారం రోజులు గడిచాయి. "లతా-నేను నాన్న దగ్గిరికి వెళ్ళాలని అనుకుంటున్నాను" అందొక రోజు హఠాత్తుగా ఇందిర.

ఆశ్చర్యంగా చూసింది శ్రీలత.

"వెళ్ళంగానే ఏమీ చెప్పను. తరువాత మెల్లి మెల్లిగా చెప్తాను- అంతా! నాకెందుకో పురుడు అక్కడే పోసుకోవాలనుంది...". శ్రీకర్‌తో చెప్పింది శ్రీలత.

"శుభం-మంచిదే" అన్నాడు శ్రీకర్. ఇందిర వెళ్ళడానికి ఏర్పాట్లు చెయ్యడం మొదలుపెట్టాడు శ్రీకర్. వెళ్ళేరోజు దగ్గరి కొచ్చిన కొద్దీ శ్రీలత- ఇందిర చాలా బాధపడసాగారు.

"ఇందు- ఇందూ! నువ్వు ఉత్సాహంగా వుండాలి. ఏదీ జరగలేదనేటట్లే వుండాలి. మీ నాన్నగారికి ఏ విధంగానూ అనుమానం రాగూడదు. సరేనా? పుట్టబోయే బాబు జాగ్రత్త! వాడి శ్రేయస్కరం కోసమే నువ్వేం చేసినా! అది దృష్టిలో వుంచుకో."

అన్నిటికీ తలవూపుతోంది ఇందిర. ఆమె మనసు మనసులో లేదు. ఎన్ని ఆశలతో- ఎన్ని కలలతో అడుగుపెట్టిందీ అమెరికాలో? ఒక్కసారి జరిగిందంతా కళ్ళముందు కొచ్చింది. జుగుప్సతో శరీరం జలదరించిందామెకి! రంగు రంగుల కలలతో. అపరంజి ఆశలతో తనూ ఆనంద్ తప్ప ఈ ప్రపంచంలో ఇంకెవ్వరూ లేనట్లుగా ఒకరికొకరు తప్ప మరొకరితో పని లేనట్లుగా ఎంతో హాయిగా ఆనందంగా స్వర్గలోకంలో విహరిస్తారనీ నందన వనం లాంటి పచ్చని బతుకు బతుకుతారనీ ఎన్ని అనుకుంది?

అన్నీ కల్లలయినాయి! చేదు నిజం మిగిలింది! నిండు మనసుతో మనసునిండా ఆనంద్ మీది ప్రేమతో వచ్చింది ఇక్కడికి. ప్రేమ శూన్యమైన మనసుతో, మనసునిండా కసితో- కచ్చతో- ద్వేషంతో వెళ్తోంది తిరిగి!

ఇంతేనా దగాపడిన ఆడదాని జీవితం? ఆడది ఏమీ చెయ్యలేదా? మౌనంగా అన్నీ భరించి ఊరుకోవల్సిందేనా?

ఆనంద్ లాంటి రాక్షసులకు బుద్ధి చెప్పడానికి తనలాంటి వాళ్ళకి వీలు లేదా? తనలో జీవితాంతం ఈ బడబాగ్ని రగులుతూ వుండాల్సిందేనా? ఈ ద్వేషాగ్ని మరి చల్లారదా? ఇది ఆరని మంటగా ఉండిపోవల్సిందేనా? ఇవి జవాబులేని ప్రశ్నలు!

ఇంటినుంచి బయల్దేర బోతూ శ్రీకర్ శ్రీలతల పాదాలకు నమస్కారం చేసింది. అప్పటికి వందోసారి వాళ్ళకి కృతజ్ఞతలు తెల్పుకుంది. ఇందిరని కౌగిలించుకొని శ్రీలత పెద్దగా ఏడ్చేసింది. ఇందిర గూడా అదే స్థితిలో వుంది. శ్రీకర్ గూడా చలించాడు.

"చాలా థాంక్స్ శ్రీకర్. మీలాంటి వాళ్ళు పురుషుల్లో నూటికి కోటికి ఒకరుంటారు. మా లత చాలా అదృష్టవంతురాలు!

ఇండియావస్తే తప్పకుండా కలకత్తాలో మా ఇంట్లో వుండాలి మీరు ''

''నాకుమళ్ళీ ప్రాణంపోశారుమీరు పునర్జీవితం ప్రసాదించారు. ఏమిచ్చినా మీ ఋణం తీరదు. నిజంగా ఆ పరిస్థితుల్లో మీరే లేకపోతే ఆత్మహత్య చేసుకునేదాన్నే నేను. ఇప్పుడు రెండు ప్రాణాల్ని నిలబెట్టినపుణ్యం మీదే! ఆజన్మాంతం కృతజ్ఞురాలి నే నేను...'' ఇట్లా చెప్తూనే వుంది ఇందిర.

''మేమేంచేశాం-ఏమీ చెయ్యలేదు. తోటి మానవులుగా ప్రవర్తించాం అంతే! ఇందులో ఋణాలేం లేవు '' అన్నారిద్దరూ.

''అట్లా అనద్దు! అదీ మీ మంచితనాన్నే తెల్పుతుంది! నేనీనాడు ఈమాత్రం ధైర్యంతో నయినా మా నాన్న దగ్గిరికి వెళ్లగలుగుతున్నానంటే అది మీ చలవే...'' అంటూనే వుంది ఇందిర. చివరిసారి వీడ్కోలు తీసుకుని ఏడుస్తూ విమానం ఎక్కింది ఇందిర కళ్ళు తుడుచుకున్నారు శ్రీకర్ శ్రీలతలు. ఒకరకమైన అయోమయ స్థితిలో అట్లా కూచుండి పోయిందామె! తను పోగొట్టుకున్నదానికి సంతోషించాలో—దుఃఖపడాలో కూడా తెలియకుండా పోయిందామె కాక్షణంలో!

## 22

ఇందిర వస్తున్నానని కేబిల్ ఇచ్చిన దగ్గిర్నించీ రావుగారికి ఏడతెగని హడావిడి! సంతోషం ఉత్సాహం! అసలు ఇందిర ఇంత తొందరగా వస్తుందని ఆయన అనుకోలేదు. ఆయన ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు.

ఈ మధ్య రావుగారికీ ఆయన అక్క సుగుణమ్మకీ మధ్య ఉత్తరాలు జరుగుతున్నాయి! ఆవిడ అప్పుడప్పుడూ వచ్చి వెళ్తోంది కూడా! ఆవిడకీ అత్త మామలు పోయారు. ఆస్తి పాస్తులు తుఫానుతో తుడిచిపెట్టుకు పోయాయి! పోయినవన్నీ పోగా తమ్ముడిమీద అభిమానం మాత్రం పెరిగింది! కొడుకూ కోడలూ ఈవిడని సరిగా చూడడం లేదని తమ్ముడితో మొర పెట్టుకుంటూ వుంటుంది. రావుగారు అక్కమీద సానుభూతితో జరిగినదంతా మరచి—తనకు తోచినంత సహాయం చేస్తూ వున్నారు.

ఇందిర వస్తోందని ఆవిడకి గూడా తెలియబరిచారు. ఆవిడ వెంటనే వచ్చేసింది. ఇందిరకోసం ఏయిర్ పోర్టుకి ఆవిడా వచ్చేసింది తమ్ముడితో కలిసి!

తండ్రిని చూస్తూనే ఆనందం, దుఃఖం వెల్లువలైనాయి ఇందిరకి! తండ్రిని పట్టుకుని కన్నీరు కార్చింది!


రావుగారు కూడా పసిపిల్లవాడిలాగా—కన్నీరు నింపుకున్నారు. ఇందిరని చూసిన ఆయనకి నోట మాట రాలేదు. బంగారు బొమ్మలాగా బంతిలాగా వెళ్లిన పిల్ల—ఏనుకల గూడులాగా తిరిగి వచ్చింది. ఎందుకిట్లా అయింది?

మొహంలో కళ ఏదీ? చిరునవ్వులో ఉత్సాహం ఏదీ? కళ్ళల్లో కాంతి ఏదీ? ఏమైనాయి అవన్నీ? కళ్లల్లో విషాదం గూడు కట్టుకుని వుంది. చిరు నవ్వులో దీనత్వం! చెక్కిళ్ళు పాలిపోయాయి! మునుపటి చలాకీతనం మచ్చుకి కూడా లేదు. ఏదో జరిగి వుండాలి! లేకపోతే ఏమైనా అనారోగ్యం కాదు కదా? సందేహాలతో కొట్టుమిట్టాడు తున్నారు రావుగారు.

''ఏం తల్లీ— ఏందుకమ్మా ఇట్లా అయిపోయావు? చెప్పమ్మా?'' అంటూనే మళ్ళీ కన్నీరు నింపుకున్నారు.

తండ్రి కన్నీరు చూసి తను మరీ కరిగిపోయింది! ఇంటికి వచ్చినా ఆయన మనసు వెలితిగానే వుంది- ఏదో బాధ! అంతవరకు వున్న వుత్సాహం చల్లారిపోయిం దాయనలో!

దానికితగ్గట్టు సుగుణమ్మ ''తమ్ముడూ, ఏందుకిట్లా అయిపోయింది పిల్ల? అల్లుడు మంచి వాడేనా ? నెలలు వస్తున్న పిల్లలు ఇట్లా వుంటారు ?... ఏమో ...'' అంది.



# రాగద్వేషాలు

చిరాకు కలిగింది రావుగారికి "చూడు అక్కయ్యా అమ్మాయి అంతదూరం నించి ప్రయాణం చేసి వచ్చింది. నిద్ర అదీసరిగా లేదేమో–అందులో ఓపలేని పిల్లేమో. ఈ ప్రయాణం చాలా శ్రమ గల్గించి వుండచ్చు. కాస్త విశ్రాంతి తీసుకోనీ- దాన్నేమీ ఇప్పుడు మాట్లాడించకు." అన్నారు పైకి రావుగారు.

ఏదో ఇంట్లో ఆడమనిషి అవసరం అని అందులో ఇందిర గర్భవతి కాబట్టి ఆవిణ్ని పిలిపించారు. కానీ ఆవిడ అన్నిటితోనూ కల్పించుకోవడం ఆయనకి నచ్చదు.

ఒకరోజల్లా ఎవరితోనూ మాట్లాడలేదు ఇందిర. తలుపులు బిగించుకుని—తను పుట్టి పెరిగిన ఇంట్లో గోడలకీ, స్తంభాలకీ, తల్లి ఫొటోకీ తన కథఅంతా మూగగా చెప్పి కుళ్ళి కుళ్ళి ఏడిచింది. మనసులోని భారమంతా తీరేదాకా, మనసు నిర్మలమయ్యేదాకా ఏడిచింది. ఆ తరవాత ఇంట్లో మామూలుగానే తిరగసాగింది. రావుగారితో ఇదివరకటిలాగానే మాట్లాడింది.

రావుగారు ఆ తరువాత తామిద్దరే వున్నప్పుడు చూచాయగా అడిగారు ఇందిరని. "తల్లీ– ఎందుకమ్మా ఇట్లా అయినావు? ఆనంద్ నిన్ను ఏమన్నా అనేవాడా? లేకపోతే ఏదన్నా అనారోగ్యమా? నా దగ్గిర దేనికి తల్లీ ఈ దాపరికం?" అనునయంగా అడిగారు.

తలెత్తి తండ్రి కళ్ళల్లోకి చూసింది. తనమీదగల ప్రేమంతా ప్రతిఫలిస్తోంది ఆ కళ్ళల్లో! తనకున్న ఒకే ఒక ప్రేమ పెన్నిధి తండ్రి! అంతా చెప్పి తను మనశ్శాంతిని పొందవచ్చు. కానీ ఈ పెన్నిధి తనకు శాశ్వతంగా దూరమైతే?

"నన్నంటారుగానీ– మీ రెంత చిక్కిపోయారో మీకు తెలుసా నాన్నా?" అడిగింది ఇందిర తండ్రి అడిగిన దానికి జవాబు చెప్పకుండా!

"నాదేముందితల్లీ? నేను–ఒన్ ఫుట్ ఇన్ ది గ్రేవ్ గావున్నాను. నువ్వుజీవితపు తొలి మెట్టుమీద ఉన్నదానివి. నీకేమిటి బాధలు? ఎందుకిట్లా అయ్యావు? చెప్పు తల్లీ... నిన్నిట్లా చూస్తుంటే నా కెంత బాధగా వుందో నీకు తెలీదూ?..."

"ఏంలేదు నాన్నా! ఆయన సరోకరకం మనిషి! ఎందుకో నేను ఆయనతో ఎడ్జస్ట్ కాలేకపోయాను. 'అంతే–" క్లుప్తంగా చెప్పింది.

"అతడి సంగతి మనకు తెలిసిందేగా? ఏదో సర్దుకుపోవాలిగానీ–పంతాలు పట్టుకు కూర్చుని ఆరోగ్యాలు పాడుచేసుకుంటారా? ఏ విషయంలో పేచీ వచ్చింది – ఇద్దరికీ? చెప్పు–" అనునయంగానే అన్నారు మళ్ళీ.

ఇందిరేమీ మాట్లాడలేదు.

"ఇంతకూ చిన్న చిన్న అభిప్రాయ భేదాలేనా? చెప్పు?..."

"నేను కొన్నాళ్ళాయనకి దూరంగా వుండదల్చుకున్నాను..." ముఖం వివర్ణమవగా చెప్పింది ఇందిర!

ఏవోలే చిన్నవాళ్ళ అభిప్రాయ భేదాలు వచ్చివుంటాయి. అవే సర్దుకుంటాయిలే అనుకున్నారు రావుగారు. ఇప్పుడు ప్రస్తుతం ఇందిర ఆరోగ్యం ముఖ్యం ఆమెకి డెలివరీ అయ్యేదాకా ఆమె మనసుని బాధించ కూడదని అనుకున్నారు. పురుడొచ్చి అమ్మాయో, అబ్బాయో పుడితే అప్పుడు తనే ప్రయత్నమూ చెయ్యకుండానే వాళ్ళిద్దరూ దగ్గిరికొస్తారని గూడా అనుకున్నారాయన తనలో తనే. అప్పట్నించీ ఆ ప్రసక్తి ఎత్తలేదాయన కొన్నాళ్ళపాటు. కానీ ఇందిర వాలకం చూస్తుంటే ఆయనకు బాధ పోలేదు. ఇందిరేదో దాస్తోందనీ ఆయనకి అనిపిస్తూనే వుంది.

అంతకీ ఇందిర తండ్రికోసం ఉత్సాహం తెచ్చుకోసాగింది. తండ్రికి ఇదివరకు చేసినట్లేఅన్ని పనులూ తనే చెయ్యసాగింది. తండ్రి వారించినా వినలేదు. ఇందిరకి ఏడో నెల వచ్చింది.

సుగుణమ్మ చెప్పగా రావుగారు ఇందిరకి పసుపు – కుంకుమ పెయ్యాలని నిర్ణయించారు. ఇందిరకది సుతరామూ ఇష్టం లేకపోయినా తండ్రికోసం ఊరుకుంది. పట్టు చీరలు– కొత్త నగలూ కొన్నారాయన! వైభవంగా జరిగింది పసుపు–కుంకుమ!

ఇందిర ఆడబడుచులను గూడా ఉత్తరాలు రాసి రప్పించారు రావుగారు. వాళ్ళని చూస్తుంటే సరిగా మాట్లాడబుద్ధి కాలేదు ఇందిరకి. ఆనందే జ్ఞాపకం వచ్చాడు. అసహ్యంతో మనసు ముడుచుకు పోయింది.


వివా
రోజంతటికీ కావలసిన
చేవను పెంపొందిస్తుంది.
రాత్రిపూట సుఖంగా నిద్రపుచ్చి ప్రొద్దున్నే చేవతో తాజాగా వుండేలా తయారు చేస్తుంది.
వివా, రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!
వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా, దీనిలో శక్తినిచ్చే మాల్ట్, ధాతువులు (టిష్యూ) పెంపొందించే ప్రోటీన్లు ఉన్నాయి- ఇవి పనికీ, ఆటకీ కావలసిన శక్తిని పెంపొందిస్తాయి.
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రిపూట!
పడుకోబోయేముందు, రుచికరమైన వేడి వివా ఒకకప్పు తీసుకుంటే, అది మీకు విశ్రాంతినిచ్చి, మీరు పొద్దున్నే తాజాగా సంజుకుని నిద్రలేచేదాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది.
JiL
జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.
పి.ఓ. జగత్‌జీత్ నగర్, కపుర్‌థలా జిల్లా (పంజాబ్).
ViVA
The Day and Night Health Drink
BUILDS UP STAMINA
మీకు తెలుసా?
కోల్పోయిన శక్తిని, నిద్రించే సమయంలో అది భర్తీ చేస్తుందని డాక్టర్ల అభిప్రాయం. పోషక శక్తిని పెంపొందించే ప్రక్రియనూ శరీరానికి అవసరమయ్యే పరిచేయడాన్ని నిద్ర సాధ్యం చేస్తుంది.
DEPTH OF SLEEP
Hours
0 1 2 3 4 5 6 7 8
నిద్రావస్థ, వంపులు వంపులైన తీరులో ఉంటుందని వివరిస్తోంది విజ్ఞాన శాస్త్రం. వివా మీకు విశ్రాంతిగా సరియైన పద్ధతిలో నిద్రపట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్నే తాజాగా, షుంజుకుని నిద్రలేవటంకోసం, మీకావలసిన పోషక శక్తిని సమకూరుస్తుంది.
పగలూ, రాత్రీ, ఆరోగ్యాన్నిచ్చే పానీయం రుచికరమైన
వివా.
ASP/JIL/1A/78

# బలరాముని తీర్థయాత్ర

## ధర్మపథం

శ్రీకృష్ణ వంతటివాడు జోక్యం కల్పించుకుని ప్రయత్నించినా కౌరవ పాండవులకు సంధి కుదరలేదు. మహా భారత సంగ్రామం తప్పనిసరి అయింది. తాను యుద్ధం చెయ్యకపోయినా శ్రీకృష్ణుడు పాండవులయందే పక్షపాతం చూపించాడు. అందువల్లనే పాండవులు జయించారు.

బలరాముడికి ఏ పక్షంలో చేరడానికీ పాలుపోలేదు. పాండవుల పక్షం చేరితే- తన శిష్యుడైన దుర్యోధనుడికి అపకారం చేసినట్టవుతుంది. కౌరవుల పక్షం చేరితే తన సోదరి సుభద్ర భర్తకు- అర్జునుడికి గొప్ప అన్యాయం చేసినట్లవుతుంది. అందువల్ల యీ యుద్ధంలో జోక్యం పెట్టుకోక అతడు తన బలగంతో ద్వారకకు వెళ్ళిపోయాడు.

ద్వారకకు వచ్చినవాడు ప్రశాంతంగా అక్కడనే ఉండిపోవచ్చును. అలా చెయ్యకుండా అతడు తీర్థయాత్రకు- ఒక యేడు కాదు పన్నెండేండ్లు పోవడానికి కారణం ఉన్నది.

బలరాముడు మధుపాన ప్రియుడు. ఒకనాడు ఒళ్ళు తెలియకుండా మద్యపానం చేసి స్త్రీలతో కూడా వన విహారానికి బయలుదేరాడు. కొంతసేపు విహరించిన తర్వాత అతడు కొంతదూరం పోయి పోయి వేద వేదాంగవేత్త లయిన మహా మునులున్న స్థలం చేరుకున్నాడు. సూత మహర్షి బ్రహ్మాసనం పైని కూర్చుండి ప్రాచీన మునుల వృత్తాంతాలను కథలుగా చెప్తూ ఉంటే ఇతర మునులు చుట్టూ గుమికూడి వింటూ ఉన్నారు.

తప్పత్రాగి తూలుతూ వస్తున్న బలరాముణ్ణి మహామునులు చూచి తత్తరపాటుతో లేచి నిలిచి గౌరవించారు. సూతుడు మాత్రం తన బ్రహ్మాసనం మీద కూర్చుండి కదలనైనా లేదు. అందువల్ల బలరాముడికి తన్ను అవమానించిన సూతునిపై విపరీతంగా కోపం వచ్చినది వెంటనే అతడు సూతుణ్ణి చంపివేశాడు ఈ సంఘటన చూచి మునులందరూ భయపడి అక్కడి నుండి చెల్లాచెదరుగా పారిపోయారు.

ఆ తర్వాత బలరామునికి తెలివి వచ్చింది. తాను బ్రహ్మహత్య చేసినట్లు గ్రహించి, తన అకృత్యానికి ఎంతో పశ్చాత్తాపపడ్డాడు. మద్యపానాన్ని తీవ్రంగా నిరసించాడు. రామ అవతార పురుషుడైనందున- ఆ పాపాన్ని పోగొట్టుకొనే శక్తి తనకు ఉన్నా, లోక సంగ్రహార్థం తన పాపానికి ప్రాయశ్చిత్తంగా పన్నెండేళ్ళపాటు గొప్ప నియమంతో తీర్థయాత్రకు నిశ్చయించాడు.

అతడు తీర్థయాత్రకు పోవడానికి ప్రధానమైన కారణం బ్రహ్మహత్యాపాపాన్ని పోగొట్టుకోవడమే!

ఈ వృత్తాంతంవల్ల మద్యపానం ఎంత అనర్థదాయకమో లోకానికి బాగా బోధపడగలదు.

*—బులుసు వేంకట రమణయ్య*

---

తండ్రి మాత్రం యథావిధిగా సత్కరించి పంపారు వాళ్ళని!

నెలనెలా డాక్టరు వచ్చి పరీక్ష చేస్తోంది ఇందిరని. సుగుణమ్మ ఏక్షణానికేం కావాలోనని కనిపెట్టుకునే వుంటోంది ఇందిరని. నెలలు నిండుతున్నాయి!

ఇంతలో ఒక రోజు సుగుణమ్మకి టెలిగ్రాం వచ్చింది. "ఏక్సిడెంటయి కోడలు పోయింది- కొడుకు హాస్పిటల్లో వున్నాడు వెంటనే బయల్దేరి రమ్మ"ని! ఆవిడ భర్త ఇచ్చాడు టెలిగ్రాం!

ఆవిడ కుప్ప కూలిపోయింది. బోరు బోరున ఏడ్చింది. రావుగారు ఆమెకి కావల్సినంత డబ్బిచ్చి మనిషిని తోడిచ్చి వెంటనే వాళ్ళ ఊరు పంపించారు. పిల్లకి నెలలు నిండడం వలన తను మాత్రం రాలేనని చెప్పారు.

ఆవిడ వెళ్ళాక తెరిపిగా వుంది ఇందిరకి. తండ్రికీ – తనకీ మధ్య అడ్డుగోడలాగా వుండేది ఆవిడ. ఇప్పుడన్నీ విషయాలూ స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చు. ఒక్కొక్క నిమిషంలో తండ్రికి అంతా చెప్పేద్దామా అనుకునేది. మరు నిమిషంలో ఆగిపోయేది.

## రాగద్వేషాలు

తండ్రి కూతురికి మంచి మంచి పుస్తకాలు తెచ్చి ఇచ్చారు చదవమని. పిల్లల గురించి ముఖ్యంగా ఆ పుస్తకాలన్నీ. తండ్రి తెచ్చిన వన్నీ చదివింది ఇందిర. మనసు ప్రశాంతంగా వుంచుకోడానికి ప్రయత్నం చెయ్యసాగింది.

శ్రీకర్ – శీతలు ఉత్తరాలు రాస్తున్నారు. ఇందిర కూడా వాళ్ళకి వెంట వెంటనే ఉత్తరాలు రాసేది.

ఒకసారి అనాలోచితంగా శ్రీకర్, శీతల ఉత్తరం చూడడం తటస్థించింది రావుగారు. మామూలుగా ఇందిర ఉత్తరాలు ఆయన చూడరు- అప్రయత్నంగా చూసిన ఆయనకి-దాంట్లో ఆనంద్ గురించి శ్రీకర్ వ్రాసిన వాక్యాలక్షిద ఆగిపోయింది ఆయన చూపు! ఏదోఅనుమానం కలిగిందాయనలో. రెండుమూడు రోజులు తీవ్రంగా ఆలోచించి ఇందిరనే అడగాలని నిశ్చయించుకున్నారాయన!

ఆ రోజు రావుగారు తీరిగ్గా వున్నారు. ఇందిర తండ్రి కెదురుగా మరో కుర్చీలో కూర్చుని వుంది. ఆమె చేతిలో ఏదో వీక్లీ వుంది. దానిలో ఏవో బొమ్మలు చూస్తోంది.

"అమ్మా- ఇందూ!" పిలిచారు రావుగారు నెమ్మదిగా.

"ఏమిటి నాన్నా?" పుస్తకంలోకి చూస్తూనే అడిగింది ఇందిర.

"చూడు- ఇటు చూడు- నా వైపు చూడు- ఎందుకమ్మా- నువ్వు మరీ అంత ముభావంగా వుంటున్నావు?"

"... ... ...!"

"మీ ఇదరి మధ్యా ఏర్పడిన అభిప్రాయ బేధాలే వచ్చినట్లుంది కదూ? కానీ చూడు తల్లీ- నే నతణ్ణి సమర్థించడం కాదుగానీ – అతడు మగవాడమ్మా – తనంత తాను దిగిరాడు ఇప్పుడు మనమున్న పరిస్థితుల దృష్ట్యా మనమే అతడితో మంచిగా వుండాలి. మీలో మీ కెన్నున్నా– నా మాట అతడూ వింటాడులే. నేను ఇద్దర్నీ మందలించగలను. అసలేం జరిగింది తల్లీ? నీలో నువ్వే ఎంతని కుమిలిపోతావు చెప్పు? నిన్నిదిగా చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతోంది– తెలుసా? •

[ఇంకా ఉంది]







'మరో సీతకథ'లో ప్రభ

# జి.వి.జి. పేజీ

## "కమలమ్మ కమతం"లో ఉగాది పండుగ

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ''కమలమ్మ కమతం'' ఈస్ట్‌మన్ కలర్ చిత్రం — నిర్మాత అనుమోలు వెంకట సుబ్బారావు స్వగ్రామం పునాదిపాడులో సెప్టెంబర్ 20న ప్రత్యగాత్మ దర్శకత్వంలో ప్రారంభమైంది.

ఉగాది పండుగ. లోగి౦ అంతా మామిడాకు తోరణాలతో అలంకరించిన యజమానురాలు కమలమ్మ (జయంతి) దగ్గర కొచ్చాడు పాలేరు రాముడు (కృష్ణంరాజు). అతనికి కొత్తబట్టలు తెచ్చి ఆప్యాయంగా ఇస్తూ, ''కట్టుకోరా రాముడూ!'' అందామె. రాముడు సిగ్గుపడుతూ, ''మట్టి పిసుక్కునేవోడికి నాకెందుకమ్మగారూ ఈ సన్నబట్టలు? యియ్యి కట్టుకొని బయటికెళితే అందరూ నవ్వుతారమ్మగోరూ! అసలే నా కడుగు పడదు సిగ్గుతో!'' అన్నాడు.

నిజానికి రాముడు ఆ కమతానికి కంటికి రెప్ప. కమలమ్మకు శ్రీరామరక్ష. వందెకరాల మాగాణి పొలంలో గింజ పొల్లుపోకుండా చూసుకునే రాముడంటే కమలమ్మకు ఎంతో అభిమానం. ''బంగారు పండిస్తావురా. నువ్వు కట్టుకోవాలిరా!'' అంటూ బట్టలు అతని చేతిలో పెట్టింది. ''అమ్మగారూ, ఉండండి'' అంటూ ఆమె పాదాలకు నమస్కారం చేశాడు రాముడు. ఈ చిత్రంలో ఇంకా అల్లు రామలింగయ్య, గిరిబాబు, విజయలలిత, పల్లవి, జయభాస్కర్, వంకాయల ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు.

# జి. ఏ. జి. పేజీ



— 'ముగ్గురు మూర్ఖురాళ్ళు'లో విజయలలిత —

## తాయారమ్మ — బంగారయ్యలో కలహప్రియుడు

కోటాయ్, చెకుముకి పాత్రల్లో రాజ్‌బాబు, మాడా...

"నీ పేరేమిటి, గురూ?" అన్నాడు చెకుముకి అతనిచ్చిన చెప్పను కుడూ, "వల్లకాడు వరవరరావు. నీ పేరూ ?" అన్నాడు కోటాయ్

"స్మశానం శివశివరావు చూడు, గురూ! ఈ వీధిలో వాళ్ళంతా నీకు పరిచయస్థులేనా ?"

"ఊళ్ళో జనమంతా తెలుసు నాకు స్మశానాల పన్నాములే తెలీదు నాకు."

"ఓ చిన్న ఇన్‌ఫర్‌మేషనిస్తే, వదిస్తా. ఏం లేదు ఈ వీధిలో మొగుడూ పెళ్ళాలెవరైనా పోట్లాడుకుంటున్నారా ? చిన్న చిన్న గొడవల్లో వున్నా ఫర్వాలేదు చెప్పు. నేను పెంచుకుంటాను కలహాన్ని."

"ఇంకోసారి యిలాంటి పిచ్చిప్రశ్న వేస్తే, నేను నీకు ఇరవై ఇస్తా. డబ్బులుకాదు; దెబ్బలు. నువ్వీ వీధికి చెప్పు కుట్టించుకోడానిక్కాదు; చెప్పల్తో కొట్టించుకోడాని కొచ్చినట్లున్నావ్ నాకు తెల్సు నేను మాట ఆపేలోపున నువ్వు పారిపోకపోయావో — నీ చర్మం వొలిచి చెప్పులు కుట్టి, చవగ్గా అమ్ముకుంటాను — జాగ్రత్త!" అంటూ చెప్పు విసిరాడు కోటాయ్. దాన్ని అందుకున్న చెకుముకి కంగారుగా ఆ ఒంటి చెప్పుతోనే పరుగుతీశాడు. ఇంతలో ఒక ఇంట్లోంచి సంభాషణ వినిపించి, రక్కుం ఆగిపోయాడు.

మగ గొంతు : నోర్ముయ్! ఒక్కనిమిషం మనశ్శాంతిలేకుండా చేస్తున్నావ్ — పాపిష్టిదానా!

ఆడ గొంతు : నన్నింకో మాటంటే ఊరుకోను — జాగ్రత్త! నేను మీ ఇంటికొచ్చింది— పెడితే తినడానిక్కాని, తిడితే పడడానిక్కాదు.

మగ : అడుగెడ్తే చాలు — వెధవగోల. దిక్కుమాలిన కొంపలో వుండలేను ... ఎక్కడికి పోతావ్ ?

ఆడ : మా పుట్టింటికి.

మగ : పో ... తక్షణం పో — పీడా విరగడయిందనుకుంటాను

ఆడ : నాకు తెల్సండీ. నన్ను గెంటేసి, ఇంకోదాన్ని తెచ్చు...

ఎంతో ఆసక్తితో వింటూ, "అదీ శభాష్! ఎంత వినసొంపుగావుందో! ఇహ ఇప్పుడు బైటికి గెంటేసేను," అని చెకుముకి అనుకుంటూండగా లోపల్నించి వచ్చిన ఓ వ్యక్తి రేడియో ఆపాడు. సంభాషణలు ఆగాయి. నిర్ఘాంతపోయిన చెకుముకి "ఎవరది ?" అని ఆ వ్యక్తి అనుమానంతో ప్రశ్నించేసరికి కంగారుగా పలాయనం చిత్తగించాడు. "దొంగ దొంగ! పట్టుకోండి!" అంటూ ఆ వ్యక్తి వెంబడించాడు. చెకుముకి రొప్పుతూ రోజుతూ పరుగెత్తుతూనేవున్నాడు.

"పాపం! బాగా అలిసిపోయారు. కాస్సేపు రెస్ట్ తీసుకోండి!" అన్నారు ఈ చిత్ర కథను రాసి, దర్శకత్వం నెఱపుతూన్న కొమ్మినేని. జానకి, సత్యనారాయణ టైటిల్ రోల్స్ ధరించే పూర్ణోదయా ఆర్ట్ ప్రొడక్షన్స్ "తాయారమ్మ—బంగారయ్య" వర్ణ చిత్రంలో రంగనాథ్, చంద్రమోహన్, అల్లురామలింగయ్య, శరత్‌బాబు, జి. ఎస్. ఆర్. మూర్తి, సంగీత, మాధవి, ఛాయాదేవి, జయ యితర నటవర్గం. జంధ్యాల సంభాషణలకర్త. ఆత్రేయ గీతాలకు చక్రవర్తి స్వరకల్పనచేశారు. భాస్కరరావు ఛాయాగ్రాహకుడు. శిల్పం : హేమచందర్. కూర్పు : అంకిరెడ్డి. నిర్వహణ. పృథ్వీరాజ్. నిర్మాతలు : ఏడిద నాగేశ్వరరావు, బి. యె., ఆకాశం శ్రీరాములు ఎం. ఎ., బి. ఎల్.

## పండుగ, పండుగ, పండుగ

*హీరో రంగనాథ్*

పండుగ, పండుగ, పండుగ —
ఏడాది పొడవునా ఏదో పండుగ —
హిందూ, ముస్లిం, క్రైస్తవులకు —
విడివిడిగా ఒక్కో పండుగ.
విందుల పండుగ — కనువిందుల పండుగ —
వెలుగుల జిలుగుల పండుగ —
దీపావళి పండుగ —
కాంతీ శబ్దం కలిసే పండుగ —
రతనాలు రాలే పండుగ —
కెంపులు కురిసే పండుగ —
కళకళలాడే పండుగ
మతాబాల మాటున
మతాలు మరిచే
ఒకే ఒక పండుగ -
దీపావళి పండుగ —
అందుకే, "దీపావళి" — పండుగ

'మాయింటి దేవత'లో కృష్ణ, జమున



'కమలమ్మ కమతం'లో కృష్ణంరాజు, జయంతి




దేనితోనూ సరిపోల్చలేని ఆ లావణ్యం.
మృదువైన. సుకుమారమైన. సహజ సౌందర్యం.
అవునుమరి ! లక్స్ సుప్రీమ్‌తో మీలావణ్యం తొణికిసలాడుతుంది, మీలో కలిగే అనుభూతి అదే. మనోహరమైన పరిమళం. సమృద్ధియైన, మెత్తటి నురుగు మీ చర్మంపై పట్టులాగా మెత్తగా పరుచుకుంటుంది. లక్స్ సుప్రీమ్‌లోని బ్యూటీ క్రీమ్ మీ లావణ్యానికి కోమలత్వాన్ని, మృదుత్వాన్నీ, సహజ సౌందర్యాన్నీ ఇస్తుంది.
LUX
LUX
SUPREME
మీరు తిరిగి ఇంక మరేదీ వాడలేరు



'రామబాణం'లో లత

## తెలుగుదనం ఉట్టిపడే గ్రామంలో "ఎంకి నాయుడుబావ"

పచ్చని చేలతో, నిండుగా పారే కాలవలతో కనుల పండువగా ఉండే డి. రామానాయుడు స్వగ్రామం కారంచేడులో సెప్టెంబర్ 9న ఆయన సమర్పించే వెంకటేశ్ ఎంటర్‌ప్రైజెస్ "ఎంకి — నాయుడుబావ" స్కోప్ - వర్ణచిత్రం షూటింగ్ ప్రారంభమైంది. చీరాల రైల్వే స్టేషన్‌కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామానికి ఇటీవల కొందరు పాత్రికేయులను ఆహ్వానించారు నిర్మాత డి. వెంకటేశ్‌బాబు. ఊరి మొగదలలో డి. రామానాయుడు దాదాపు ఆరు లక్షల వ్యయంతో నిర్మించిన "శ్రీ వెంకటేశ్వరా కమ్యూనిటీ హాలు"లో సాంకేతిక నిపుణులకు వసతి ఏర్పాటు చేశారు. ఈ కల్యాణ మండపంలోనే ఈ చిత్రం కోసం చంద్రమోహన్‌కు, చంద్రకళకు సినిమా పెళ్ళి కూడా జరిగింది. నటీనటులకు — అధునాతన సౌకర్యాలున్న రామానాయుడుగారి భవంతిలో, వారి బంధువుల ఇళ్ళల్లో మకాం ఏర్పాటు చేశారు.

"ఆ ఊరిని నిరంకుశంగా ఏలే గ్రామ మునసబు రావు గోపాలరావు, కరణం అల్లు రామలింగయ్య అన్యాయాలకు హద్దు ఉండదు. మునసబు కూతురు చంద్రకళ, ఇల్లరికపుటల్లుడు చంద్రమోహన్, పాలేరు నాగులు మాదాల రంగారావు. ఆ పాలేరు తాత గుమ్మడి, తండ్రి ప్రభాకర రెడ్డి వద్ద పెరిగే ఎంకి (వాణిశ్రీ)ని నాగులు కిచ్చి పెళ్ళి చేయాలని మునసబు ప్లాను. కాని, ఆమె నాయుడుబావ (శోభన్‌బాబు)కు ఏనాడో తన హృదయాన్ని అర్పించింది. మునసబు తన వితంతు సోదరి జి. నిర్మల ఆస్తిని కాజేసి, ఆమె కొడుకు రాజ్‌బాబును చవట కింద చూస్తూంటాడు. తన

## జి. వి. జి. పేజీ

కుట్రకు అడ్డు తగులుతూన్న నాయుడ్ని ఒక కేసులో ఇరికించి, జైలుకు పంపిస్తాడు కూడా. గుమ్మడి ఇంటికి నిప్పంటించి, సజీవదహనానికి పాల్పడుతాడు. తుది శ్వాస వదిలేముందు ఎంకి జీవిత రహస్యాన్ని వెల్లడి చేస్తాడాయన. చివరికి ఇన్ని అకృత్యాలు చేస్తూన్న మునసబు నిజస్వరూపాన్ని గుర్తించి, ఆయన పని పట్టడానికి చేతులు కలుపుతారు నాయుడు, నాగులు..." అంటూ చిత్రీకరించబోయే కొన్ని సన్నివేశాలను టూకీగా వివరించారు డైరెక్టర్ బోయిన సుబ్బారావు. ఆయన స్వగ్రామం కూడా కారంచేడే!

"మా చిత్రంలో శోభన్‌బాబు విగ్గు లేకుండా నటిస్తున్నారు" అన్నారు రామానాయుడు. "చుట్టుపక్కల వర్షం కురిసినా — మేం షూటింగ్ జరుపుకునే స్పాట్‌లో మాత్రం ఎప్పుడూ వర్షం పడేది కాదు. నేను మా ఊళ్ళో ఎప్పుడు షూటింగ్ జరిపినా ఇంతే. కాని, మా స్టంట్ మాస్టర్ దాసు ఫైట్స్ కంపోజ్ చేయడానికి లొకేషన్‌కు వస్తే చాలు — కుంభవృష్టిగా వర్షం కురుస్తుంది" అన్నారాయన.

"ఐతే, అనావృష్టిగా ఉన్న ఏ ప్రాంతానికైనా ఆయన్ని తీసుకెళ్ళి ఫైట్స్ పెట్టిస్తే సరి... అక్కడంతా వర్షం కురుస్తుంది" అన్నాను నేను.

అక్టోబర్ 3 నించి 6 వరకు హైదరాబాద్‌లో షంషాద్‌బాగ్ ప్రాంతంలో ఆలయం వద్ద, 25న బెంగళూరులో, ఆ తర్వాత ఊటీలో చంద్రమోహన్, చంద్రకళలపై ఒక పాట చిత్రీకరించడంతో షూటింగ్ ఘట్టం దాదాపు ముగుస్తుంది.

ఈ చిత్రంలో ఇంకా ప్రభాకర రెడ్డి, మిక్కిలినేని, అర్జా జనార్దనరావు, జానకి, రాజసులోచన, జయమాలినితోపాటు కథకుడు పినిశెట్టి కూడా నటిస్తున్నారు. ఆయనతోపాటు మోదుకూరి జాన్సన్ సంభాషణలు రాశారు. ఆత్రేయ గీతాలకు మహదేవన్ స్వరకల్పన చేశారు. సుందరం ఛాయాగ్రాహకుడు. బి. ఎల్. వి. ప్రసాద్ సహకార దర్శకుడు.

## పునాదిరాళ్ళలో పిచ్చిపిల్ల

రాధ ఆ గ్రామంలో ఒక దారంట వెళ్తూండగా, ఒక గృహిణి లోపల్నించి చెత్త తెచ్చి ఇంటిముందే పోయడం చూసి, "చూడమ్మా! యిలా చెత్తా చెదారం నీ ఇంటిముందే నలుగురూ నడిచే దారిలో వేస్తే, నీ ఇంటికీ వంటికీ మంచిదికాదు," అంది.

"మంచిదికాదా? అయితే, నీ ఇంట్లో పొయ్యనా?" అన్నదా సంస్కారంలేని ఇల్లాలు హేళనగా. అప్పుడు అటే వస్తూన్న సర్పంచ్ అనుచరులు ఆమె హేళనకు పకపక నవ్వారు. రాధకు కోపం ఆగింది కాదు. "ఆపారేం? నవ్వండి!" అంది కవ్వింపుగా.

ఇంతలో ఎక్కణ్నించో ఇదంతా గమనిస్తూన్న ఓ పిచ్చిది రివ్వున అక్కడికి దూసుకువచ్చి, రాధతో "చూడు తల్లీ! ఈ ఎవ్వేవాళ్ళెవరో తెలుసా? చదువూ, సంస్కారం లేనివాళ్ళు కారు. దిక్కుమొక్కులేనివాళ్ళు అసలే కారు. అన్నీ వున్న మా రాజులు. ఈ ఊరిని పరిపాలిస్తున్న సామంతరాజులు వాళ్ళే — నువ్వు చేస్తున్న మంచి పనిని చూసి నవ్వితే — నువ్వేంకేం చెయ్యగలవు చెప్పు! అయినా, చేస్తానంటావా? చెయ్యి. చేశావో — అది నీ పిచ్చి ... నీ పిచ్చి... నీ పిచ్చి!" అంటూ నవ్వింది పిచ్చిగా.

పిచ్చిగ నవ్వినా — నిజాన్ని నిర్భయంగా చెప్పడంలో విప్లవ స్త్రీ అనిపించే పాత్రలో రోజారమణి, ఇతర పాత్రలలో కవిత, సావిత్రి, జయమాలిని, నరసింహరాజు, గోకిన రామారావు, కె. వి. చలం, రాజేష్, చిరంజీవి ప్రభృతులు పాల్గొనే ధర్మవిజయ్ పిక్చర్స్ "పునాదిరాళ్ళు" ఆర్వోకలర్ చిత్రానికి రాజ్‌కుమార్ దర్శకుడు. ప్రేమ్‌జీ సంగీత దర్శకుడు. నివాస్ ఛాయాగ్రాహకుడు. ఫజులుల్లాహక్ నిర్మాత.

## "ఇంటింటి రామాయణం"

"ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక రామాయణం జరుగుతూనే వుంటుంది. ఆలుమగల మధ్య అభిప్రాయభేదాలు ఎన్నో అవస్థలకు దారితీయవచ్చు. ఇటువంటి సున్నితమైన విషయాన్ని మరింత సున్నితంగా చెప్పడానికి చేస్తున్న ప్రయత్నమే మా కొత్త చిత్రం," అన్నారు నవత ఆర్ట్స్ అధినేత ఎన్. కృష్ణంరాజు. పర్వతనేని సాంబశివరావు దర్శకత్వంలో రంగనాథ్, చంద్రమోహన్, గుమ్మడి, నూతన్‌ప్రసాద్, పి. ఎల్. నారాయణ, ప్రభ, రమాప్రభ, నిర్మల వగైరా తారాగణం. అక్టోబర్ 6 నుండి 16 వరకు జరిగిన తొలి షెడ్యూల్‌తో ఐదు రీళ్ళ చిత్రం తయారైంది. రాజన్—నాగేంద్ర స్వరసమ్మేళనంలో వేటూరి సుందరరామమూర్తి, ఆరుద్ర గీతాలు రాశారు. జంధ్యాల సంభాషణలకర్త. ఛాయ: తార. కూర్పు: హాను. శిల్పం: మారపనేని కళాధర్. ఈ వర్ణ చిత్రం అన్నపూర్ణ విడుదల.

'లాయర్ విశ్వనాథ్'లో జయసుధ




విజయవంతముగా ప్రదర్శింపబడుతున్న చిత్రం!
అజయ్ ఆర్ట్ పిక్చర్స్
శ్రీరామరక్ష
ఈస్ట్‌మన్ కలర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని రామారావు
నిర్మాత: "మన" సత్యం (జైహింద్ స్టూడియోస్)
ఆంధ్రా: నవయుగ
నైజాం: శ్రీలక్ష్మీ చిత్ర
సీడెడ్: సుపర్ణా
nvkr

## సంక్షిప్త చిత్ర వార్తలు

★ శోభన్‌బాబు హీరోగా డి. రామానాయుడు డిసెంబర్ నించి ప్రారంభించే కోడూరి కౌసల్యాదేవి నవల "శాంతినికేతన్"కు మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. మహదేవన్ సంగీత దర్శకుడు. ఈ చిత్రం తర్వాత జితేంద్ర హీరోగా "చిలిపి కృష్ణుడు" చిత్రాన్ని హిందీలో నిర్మిస్తారు.

★ జితేంద్రతో పద్మాలయా పిక్చర్స్ "పాడిపంటలు" హిందీ చిత్రం మార్చి నించి ప్రారంభించబడుతుంది. జూన్‌లో సెట్స్‌కు వెళ్లే "ఛత్రపతి శివాజీ" స్కోప్ కలర్ చిత్రానికి మహారథి రచయిత. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. తెలుగులో కృష్ణ, తమిళంలో శివాజీగణేశన్ హీరోలు

★ జితేంద్ర, జయప్రదలతో "యమగోల" హిందీ చిత్రాన్ని తాతినేని రామారావు దర్శకత్వంలో ఎస్. వెంకటరత్నం నిర్మిస్తారు. యముడుగా ప్రేమ్‌నాథ్ నటిస్తారు.

★ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో డి. వి. ఎస్. రాజు నిర్మించే కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ ద్వితీయ వర్ణ చిత్రం షూటింగ్ రాజమండ్రి పరిసరాలలో జరుగుతోంది. మాతన్‌ప్రసాద్, గోకిన రామారావు, రాజ్‌బాబు, సాక్షిరంగారావు, రమణమూర్తి, సి. హెచ్. కృష్ణమూర్తి, భీమరాజు, కవిత, సుంజా భార్గవి, జానకి పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ రచయిత జి. కె. రాము ఛాయాగ్రాహకుడు. చక్రవర్తి సంగీత దర్శకుడు. శిల్పం: స్వారపనేని కళాధర్. కూర్పు: జి. జి కృష్ణారావు.

★ కృష్ణతో కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో జి. డి. ప్రసాదరావు, పి. శశిభూషణ్ నిర్మిస్తున్న "ఇద్దర్దూ అసాధ్యులే" స్కోప్ కలర్ చిత్రం షూటింగ్ యిటీవల నర్సపూర్ అడవుల్లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లోనూ, పరిసర ప్రాంతాలలోనూ జరిగింది. కొన్ని వన్యమృగాలు కూడా పాల్గొన్నాయి.

★ నేటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు దర్పణంపట్టే సత్యం ఎంటర్‌ప్రైసెస్ "కలియుగ మహాభారతం" స్కోప్ కలర్ చిత్రం షూటింగ్ రామచంద్రాపురం, మండపేట, ఏడిద ప్రాంతాలలో జరిగింది. జి. సత్యనారాయణ నిర్మించే ఈ చిత్రానికి హనుమాన్‌ప్రసాద్ దర్శకుడు.

★ తాతినేని ప్రకాశరావు క్రియేషన్స్ దర్శకత్వంలో చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ నిర్మిస్తున్న "గంగాభవాని" బాలల చిత్రంలో మాస్టర్ రాము, బేబీ అరుణ (నటుడు పద్మనాభం పుత్రిక), మాస్టర్ రవిశంకర్ (పి. జె. శర్మ కొడుకు), మాస్టర్ గురుప్రసాద్ (పండరీబాయి అబ్బాయి)తో పాటు త్యాగరాజు, మిక్కిలినేని, పద్మనాభం, పి. జె. శర్మ, సురేంద్ర, పొట్టిప్రసాద్, గౌరవ పాత్రలలో ఎ. ఎన్. ఆర్., గుమ్మడి పాల్గొంటారు. మాటలు, పాటలు: ఆరుద్ర సంగీతం: రమేష్ నాయుడు. ఛాయ: మల్లి ఇరానీ. కూర్పు: ఆర్. కె. రామచంద్రన్. శిల్పం: తోట హేమచందర్. సహకార దర్శకుడు: టి. ఎల్. వి. ప్రసాద్‌బాబు. ఈ ప్యూజీ కలర్ చిత్రం షూటింగ్ 25 రోజులలో పూర్తవుతుంది.

★ డాక్టర్ అంతటి నరసింహం రాసిన కథ ఆధారంగా పేకేటి శివరాం ఒక బాలల చిత్రాన్ని నిర్మిస్తారు.

★ శ్రీమతి మిద్దె జగన్నాధరావు సమర్పించే ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ "మూడు పువ్వులు - ఆరు కాయలు" ఒక ప్రింటు 70 ఎం. ఎం. లో విజయవాడలో విడుదలవుతుంది. ఈ సంస్థ తదుపరి చిత్రం "సింగపూర్ సిన్నోడు" హీరో కృష్ణతో నూతనసంవత్సరారంభంలో ప్రారంభించబడుతుంది.

★ కె. బాలచందర్ దర్శకత్వంలో గోవిందరాజు నిర్మించే కళాకేంద్రావారి "గుప్పెడు మనసు"లో శరత్‌బాబు సరసన తమిళ నటి సుజాతతో పాటు నారాయణరావు, సరిత, శ్యామల, రమణమూర్తి ప్రభృతులు పాల్గొంటారు.



"కోరికలే గుర్రాలైతే"లో జయమాలిని [ఫొటో : జి. వి. జి.]



'వజ్రాల వేట'లో జయమాలిని

# సినిమా విశేషాలు

## భవితవ్యాన్ని ఊహించిన కార్యశూరుడు

సెప్టెంబరు 21 న, ఈ విలేఖరి అన్నపూర్ణా స్టుడియోస్‌కు వెళ్లాడు. ఆరోజున...లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ వారి "రావణుడే రాముడయితే" స్కోప్ వర్ణ చిత్రం షూటింగు జరుగుతూవుంది.

అగ్రదర్శకుడు శ్రీ దాసరి, ఆచార్య ఆత్రేయ వ్రాసిన "ప్రేమంటే తెలుసా" అనెడి ఆత్మప్రబోధ గీతాన్ని, అనేక కోణాలలో కథానాయకుడిపై చిత్రీకరించారు.

మనిషికి మనసుకు జరిగిన సంఘర్షణ సారాన్ని, కవి హృదయం ఎంత చక్కగా వ్రాసిందో... అంత రసస్పందన కలిగించేరీతిలో శ్రీ అక్కినేని హావభావ ప్రకటన వచ్చింది, అన్నారు శ్రీ దాసరి.

## బెంగుళూరు నుంచి మంచుగడ్డ

"ప్రేమంటే తెలుసా" పాట చిత్రీకరణకోసం, మంచుగడ్డ కావలసివచ్చింది. హైద్రాబాదులో దొరకలేదు. నిర్మాత శ్రీమతి అనురాధాదేవి బెంగుళూరు నుంచి విమానం ద్వారా మంచుగడ్డలను తెప్పించింది.

"రావణుడే రాముడయితే" స్కోప్ వర్ణ చిత్రం...సెప్టెంబర్ 18 న ప్రారంభమైనట్టు.. అక్టోబర్ 10 కల్లా చిత్ర నిర్మాణం పూర్తిచెయ్యడానికి ... శ్రీ దాసరి ... శ్రీ అక్కినేని సహకరిస్తున్నట్టు, నిర్మాత అనురాధాదేవి తెలిపారు.

## షూటింగులో పాల్గొన్న నటీనటులు

"రావణుడే రాముడయితే" స్కోప్ వర్ణ చిత్రంలో నాగేశ్వరరావు, మురళీమోహన్, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, జయచిత్ర, లత, కె. వి. చలం, మాడా, మంజుభార్గవి, ఉషాచౌదరి, జయమాలిని పాల్గొన్నారు.

## ద్రాక్షతోట సమీపాన ఫైటింగు

శ్రీ అక్కినేనికి, నిజామాబాద్ రోడ్డులో... (అంటే బంజారాహిల్స్‌కు 16 కిలోమీటర్ల దూరంలో) ద్రాక్షతోట వుంది. ఆ తోటకు దగ్గర్లో మరొకరికి మామిడితోట వుంది. ఆ తోట పైన పాడుబడ్డ మేడ ఒకటుంది.

ఆ మేడపైన శ్రీ అక్కినేని, శ్రీ మోహన్ బాబు పాల్గొన్న ఫైట్ దృశ్యాన్ని ... శ్రీ దాసరి జలదరింపు కలిగించేవిధంగా షూట్ చేశారు.

లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ నిర్మాతలు అనురాధాదేవి, కృష్ణవేణి, శ్రీనివాసరావుగార్లు, నిర్మాణత విజయకుమార్ ఎంతో అభిరుచివున్న వారని...దర్శక శ్రేష్ఠుడు శ్రీ దాసరి ప్రశంసించారు.

## ముఖ్యమంత్రితో చర్చలు

ఆంధ్రప్రదేశ్‌లో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలనెడి సత్సంకల్పం... అటు ముఖ్యమంత్రి గారికి, యిటు నిర్మాతల మండలికి ఏర్పడిన కారణంగా... శుభ ఫలితం వచ్చిందేమో అనిపించింది.

సబ్సిడీని మరో మూడు సంవత్సరాలు పొడిగించడంతోబాటు, ఫిలిం కాలనీ నిర్మాణానికి కూడా ప్రభుత్వం నిర్ణయించడం... ముదావహం. మరెన్నో ప్రోత్సాహకరమైన పనులను చెయ్యడానికి, ప్రభుత్వం సుముఖంగా వుంది.

ప్రభుత్వంతో జరిపిన చర్చలు... సమావేశాలు సంతోషకరంగా, సంతృప్తికరంగా వున్నట్టు, హైద్రాబాదుకు విచ్చేసిన విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు తెలిపారు.

తెలుగు చిత్ర పరిశ్రమ మన రాజధానీ నగరానికి వస్తుందన్న గాఢనమ్మకమే, శ్రీ అక్కినేనికి కలిగివుండకపోతే, కోటి రూపాయల స్టుడియోను నిర్మించి వుండరేమో! భవితవ్యాన్ని వూహించిన కార్యశూరుడు శ్రీ అక్కినేని.

## చరిత్ర పుటలలో విశిష్ట స్థానం

తెలుగు చలన చిత్ర చరిత్రను ఎవరయినా వ్రాయడం సంభవిస్తే... శ్రీ అక్కినేని నిర్మించిన అన్నపూర్ణా స్టుడియోకు విశిష్ట స్థానాన్ని కేటాయించాల్సిందే.

నాలుగు ఫ్లోర్‌లతో, ప్రివ్యూ థియేటరుతో, నాల్గయిదు కుటీరాలతో, అందమైన మేకప్ గదులతో, చక్కటి యంత్ర సామగ్రితో, క్రమశిక్షణాబద్ధులయిన పనివాళ్లతో అన్నపూర్ణా స్టుడియోస్ దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న దంటే...అక్కినేనిగారు ఎంతో పవిత్రంగా నిర్మించి వుండాలి!



'మా భూమి'లో హంస



'ప్రేమ చేసిన పెళ్లి'లో జరీనా

## పత్రికా సమావేశాలకు ప్రత్యేక మండపం

అన్నపూర్ణా స్టుడియోస్‌లో పత్రికా సమావేశాల నిమిత్తం... ఒక అందమైన మండపం నిర్మించబడింది. ఇంద్రధనుస్సు ఆకారాన్ని గొన్న ఆ మండపంలో ఆకర్షణీయమైన సీట్లు అమర్చ బడ్డాయి. "రాబోయే మార్చికి... అంటే తెలుగు వత్సరాదికి అన్నపూర్ణా స్టుడియోస్ యొక్క పూర్ణాకృతి వస్తుంది", అన్నారు మృత్యుం జయుడు... శ్రీ అక్కినేని.

## అక్కినేని యింట కృష్ణ .... విజయనిర్మల

"నటసామ్రాట్" శ్రీ నాగేశ్వరరావు యింట... హీరో కృష్ణ... దర్శకురాలు విజయనిర్మల, కథకుడు మహారథి కనిపించారు.

డాక్టర్ నాగేశ్వరరావుగారితో, విజయకృష్ణ బ్యానరులో... విజయనిర్మల దర్శకత్వంలో ఓ సంచలన సినిమా స్కోప్ చిత్రం వస్తుందన్న నమ్మకం... యీ కలానికి ఏర్పడింది.

## శుభసూచకమైన స్నేహం

శ్రీ అక్కినేని... శ్రీ కృష్ణ... శ్రీమతి విజయనిర్మల కలిసే యీ శుభ దినం... మరింత ప్రగాఢంగా వర్ధిల్లాలని... యీ విలేఖరి మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాడు.

## అందరు అక్కడే వున్నారు

భాగ్యనగరంలో నివసిస్తున్నది కొందరే అయినా ... సినిమావాళ్లలో చాలామంది అక్కడే కనిపిస్తున్నారు.

శ్రీ నాగేశ్వరరావు, మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, జయచిత్ర, లత, మాడా, కె.వి. షహీబ్, చంద్రమోహన్



చలం గార్లు లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ "రావణుడె రాముడయితే" చిత్రంలో పాల్గొన్నారు.

శ్రీ ఎన్టీరామారావు, జయప్రద, జయసుధ గార్లు రామకృష్ణాస్టుడియోస్ "తిరపతి వెంకటేశ్వర కళ్యాణం"లో పాల్గొనడానికై వచ్చారు.

శ్రీకృష్ణ, శ్రీ రజనీకాంత్ సారధీ స్టుడియోస్ "ఇద్దర్దూ అసాధ్యులే" చిత్రంకోసం వచ్చారు.

శ్రీ మురళీమోహన్, శ్రీ చంద్రమోహన్, కుమారి ప్రభ, రాజబాబు, రమాప్రభగార్లు మారుతీ ప్రొడక్షన్స్ "శివకేశవులు" చిత్రంలో పాల్గొన్నారు.

శ్రీ శోభన్‌బాబు, కుమారి వాణిశ్రీ, కుమారి చంద్రకళ "ఎంకి...నాయుడుబావ" చిత్రీకరణలో పాల్గొన్నారు.

శ్రీ సత్యనారాయణ, నరసింహరాజు, జయంతి, శ్రీవిద్య, మాధవి ప్రతాప్ ఆర్ట్స ప్రొడక్షన్స్ "అంతులేని వింత కథ" కోసం వచ్చారు.

అందరు అక్కడ వుంటే ... మదరాసులో మిగిలిందెవరో, మరి. దీన్నిబట్టి చూస్తే ... త్వరలోనే మనవాళ్లు ... మన దేశానికి రాగలరని అనిపిస్తుంది.

## అన్నపూర్ణా స్టుడియోస్‌లో సురేష్ అధినేత

శ్రీ రామానాయుడు, అన్నపూర్ణా స్టుడియోస్‌కు వచ్చిన రోజున... యీ విలేఖరి అక్కడ వున్నాడు. దేవర్ ఫిలింస్‌కు, శ్రీ అక్కినేని అలాట్ చేసిన తేదీలను, సురేష్ అధినేత యూజ్ చెయ్యాలనుకుని, రెండు కథలను వినిపించారట. అవి... కథానాయకుడికి నచ్చకపోయినందువల్ల... జనవరి నుంచి చిత్ర నిర్మాణానికి వుపక్రమించ నున్నట్టు... శ్రీ రామానాయుడు తెలిపారు.

దేవర్ ఫిలింస్‌కు యిచ్చిన తేదీలలో... శ్రీమతి విజయనిర్మల చిత్రీకరణలో... అక్కినేని... కృష్ణ నటించగల చిత్రం పూర్తికాగలదని తెలుస్తుంది.

## ప్రారంభించాల్సినవి 7 వదిలేసినవి 13

"13 చిత్రాలు ఈమధ్య వదిలేశాను. ఏడు చిత్రాలు సైన్ చేశాను" అన్నారు శ్రీధర్. "అన్ని చిత్రాలు ఎందుకు వదులుకున్నారు" అనడిగాను. "క్యారెక్టర్ నచ్చక కొన్ని. టరమ్స్ కుదరక మరికొన్ని వదిలేయాల్సివచ్చింది. అన్ని విషయాల్లో కాంప్రమైజ్ కావడం ఎలా!" అన్నారు.

"ప్రతి దీపావళికి ఏదో ఒక కొత్త చిత్రానికి సైన్ చేయడం జరుగుతూంది. నేను చిత్ర పరిశ్రమలో ప్రవేశించినప్పటి నుంచి దీపావళి శుభసందర్భంగా కనీసం ఒక్క చిత్రమైనా అంగీకరించడం జరుగుతూవుంది. ఈ సంవత్సరం రాఘవేంద్రశ్రీ ఆర్ట్స వారి "పంచప్రాణాలు" చిత్రానికి కొత్తగా సైన్ చేశాను. ఈ చిత్రంలో చాలా చక్కటి కారెక్టర్" అన్నారు హీరో శ్రీధర్.



'మనవూరి పాండవులు'లో రావుగోపాలరావు

## టపాకాయలంటే ఫటాఫట్ కు భయం

"గత సంవత్సరం నేను దీపావళి జరుపుకోలేక పోయాను. నేను పుట్టి బుద్ధెరిగి దీపావళి జరుపుకోకపోవడం అదే మొదటిసారి. పోయిన సంవత్సరం రామానాయుడిగారి "చిలిపికృష్ణుడు" షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతుండడం. ఆ షూటింగ్‌లో పాల్గొనే నిమిత్తం నేనక్కడికి వెళ్లడం, సాంగ్ పిక్చరైజ్ చేస్తుండగా నా కాలు బెణకడం, వెంటనే కాలు వాచిపోవడం, ఎక్కడికీ కదల్లేకుండా పోవడం జరిగింది. సరిగ్గా ఆ సమయంలోనే దీపావళి. దీపావళి జరుపుకోలేదని బాధపడలేదు. షూటింగ్‌లో పాల్గొనలేకపోయానే అని బాధపడ్డాను" అంది జయలక్ష్మి. "జయలక్ష్మికి టపాకాయలంటే మహాభయం. టపాకాయలు కొనడానికేమో కొంటుంది. కానీ వాటిని వాళ్ల నాన్నగారే కాలుస్తారట. ఒకసారి విష్ణుచక్రం కాలుస్తుండగా నిప్పురవ్వలు మంచం దుండెంమీద పడి, పెద్ద అగ్నిప్రమాదమే జరిగేంత పనైందట. మరి టపాకాయలు కొనడం మానేశారా అనడిగితే, "నో నాటెటాల్" అంటూంది జయలక్ష్మి.



— 'పెద్దాలవారి కయ్యాలు'లో ఒక దృశ్యం —

# గీత జీవితంలో కొత్త దీపావళి

తెలుగులో బాపు గీచిన మరొక బొమ్మ గీత. బాపుగారి దర్శకత్వంలో శ్రీ జయకృష్ణ నిర్మించిన ''మన వూరి పాండవులు'' చిత్రం ద్వారా ఆంధ్ర ప్రేక్షకులను అతిత్వరలో దర్శించబోతూంది లేమ సారథీవారి ''ఇద్దరూ అసాధ్యులే'' చిత్రంలో హీరోయిన్ వేషానికి గీతను బుక్ చేసినట్లు తెలుస్తోంది.

గీత జీవిత కథ, వెండితెర ప్రవేశ కథను గూర్చి పాఠకులకు క్లుప్తంగా చెబుతాను.

''మద్రాసు మాంబళంలోని కుంటూరు సుబ్బయ్యపిళ్లై ప్రాథమికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూంది ఈ గీత. సినిమాల్లో నటిస్తూనే యస్ యస్ యల్. సీ వరకు చదవాలని ఆశపడుతూందట గీత. బట్ హౌ ఫార్ విల్ ఇట్ బి పాజిబుల్ !''

## ఫస్ట్ మేకప్ టెస్ట్

తల్లిదండ్రులకు గారాలబిడ్డ గీత. గీత తండ్రిగారి కజిన్‌కు తమిళ చిత్రరంగంలో చాలామందితో పరిచయం వుందట. సినిమాల్లో నటించాలని వువ్విళ్లూరుతున్న గీతను గూర్చి చాలామంది దగ్గర ప్రస్తావించారట. ప్రముఖ తమిళ దర్శకుడు శ్రీ కె. యస్. గోపాలకృష్ణన్ మొట్టమొదటిసారిగా గీతకు మేకప్ టెస్ట్ చేశారట. అమ్మాయీ ! నీ వయస్సు చాలా చిన్నది. ఇంకాస్త పెద్దదానివయ్యాక నీకు వేషం తప్పకుండా యిస్తాను అన్నారట.

''భైరవి'' (తమిళం) గీత నటించిన మొదటి చిత్రం. అందులో రజనీకాంత్ చెల్లెలుగా నటించింది. ''భైరవి'' చిత్రం చూశాకనే బాపుగారు గీతను ''మన వూరి పాండవులు'' చిత్రంలో బుక్ చేశారట.

''ఉన్నఫళంగా హీరోయిన్ అయిపోవాలనే పేరాశ లేదు నాకు. చక్కటి పాత్రలను పోషించాలనేదే నా ఆశ'' అంటూంది గీత.

''స్కూలు రోజుల్లో షూటింగ్ వుంటే ఏ జ్వరం వచ్చిందనో, ఒంట్లో బాగోలేదనో సెలవుపెట్టి షూటింగ్‌కు వెళ్లేదట స్పోర్ట్స్ అంటే ప్రాణం గీతకు. వాలీబాల్, త్రోబాల్ చాలా బాగా ఆడుతుందట.''

## త్రిభాషా తార

గీత మాతృభాష తమిళం. చిన్నవయస్సులో బెంగుళూరులో వుండడం మూలంగా కన్నడం తెలుసు. తన తండ్రిగారికి తెలుగు తెలియడం, వారితో మాట్లాడుతుండడం మూలంగా తెలుగు కూడా నేర్చుకోగలిగిందట కొద్దిగా.

చక్కటి కను, ముక్కు తీరు వుండి, చూపరులను ఇట్టే ఆకర్షించే గీత పొడవు 5 అడుగుల 6 అంగుళాలట. ''ఏ టాల్ ఫిగర్ ఇన్‌డీడ్.''

బాపు గీచిన ఈ బొమ్మ భవిష్యత్తు కూడా బంగారుబాట అవుతుందేమో ! లెటజ్ వెయిట్ అండ్ సీ.

# దొంగిలించి టపాకాయలు కాల్చేవాడిని !

చిన్నప్పట్నుంచి దీపావళి సమయంలో టపాకాయలు కాల్చడమంటే బలేసరదా మోహన్ బాబుకి ఇంట్లో తల్లిదండ్రులు కోప్పడ్డా, మొండికేసిమరి టపాకాయలు కాల్చేవారట మోహన్‌బాబు. డబ్బులివ్వకపోతే, దొంగిలించిఅయినా సరే సరాలు కొనుక్కొచ్చి కాల్చేవారట. ఒకసారైతే రెండురోజులు పస్తుండి, టపాకాయలు కొనివ్వలేదని అలిగారట. తాను గ్రాండ్‌గా చేసే పండుగల్లో దీపావళి ఒకటి అంటారు మోహన్‌బాబు

## విఠలాచార్య విజయోత్సాహం


జానపద చిత్రాలు తీయడంలో అందెవేసిన చెయ్యి అని ఎప్పుడో కీర్తింపబడిన శ్రీ విఠలాచార్య ''జగన్మోహిని'' చిత్రంతో తన జానపదబ్రహ్మ బిరుదాన్ని సుస్థిరం చేసుకున్నారంటే అతిశయం కాదనుకుంటా. తాత్కాలికంగా వారి బాణీ దెబ్బతినుండొచ్చుగానీ, ఆ బాణీ కెప్పుడూ ఆదరణ వుంటుందని నిన్నటి ''జగన్మోహిని'' చిత్రం ఋజువు చేసింది. తమిళంలో స్ట్రెయిట్ చిత్రాలను కూడా బీట్‌చేసి బాక్సాఫీసు రికార్డు సృష్టిస్తోంది ''జగన్మోహిని'' డబ్బింగ్ చిత్రం. ''నవంబర్‌నుంచి గానీ డిశంబర్‌నుంచి గానీ మరో ఫోక్‌లోర్ తీయాలనుకుంటున్నాను.'' అన్నారు ఆచార్య.

## విన్నారా ! ఈ వింత !

శ్రీ విఠలాచార్య తీసిన ''జగన్మోహిని'' చిత్రంలో ఓ వింత సంఘటన జరిగిందట. చిత్రంలో పొట్టేలు నవ్వాలి. కానీ ఎలా నవ్వించడం, అని దీర్ఘాలోచనలో పడ్డారట శ్రీ విఠలాచార్య. స్టంట్ మాష్టర్‌కు సడెన్‌గా ఓ ఐడియా స్ట్రైక్ అయిందట. వేగంగా ఏదో ద్రవపదార్థాన్ని పొట్టేలు నోట్లో పోశారట. వెంటనే అది నవ్విందట. షాట్ ఓకే చేసుకున్నారట. నవ్వును పుట్టించిన ఆ ద్రవపదార్థం ఏమిటనుకుంటున్నారు ''విస్కీ''. అదే చిత్రంలో పొట్టేలుకు, పులికి మధ్య జరిగే ఫయిట్‌ను దాదాపు 10,000 అడుగులు తీశారట. కానీ చిత్రంలో 170 అడుగులు మాత్రమే ఆ ఫయిట్ వచ్చిందట!

— జనప్రియ ★

# అమ్మా! నాబూటు ఎంత బాగా మెరుస్తుందో చూడు.



## టింకూ లాంటి బాబు మీకూ వుంటే ***రీగల్*** కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.

టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల–శక్తివంతమైన–నురుగునిచ్చేది 'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్నటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్,' మీకు ఎంతో పొదుపుచేస్తుంది. 'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.




Rediffusion D/766e/TL

ఆ ఆదివారం గాలి లేకుండా సూర్యుడు ప్రకాశవంతంగా వున్నాడు. సెప్టెంబర్ మధ్యరోజులు. ఆస్ట్రేలియన్స్‌కి స్ప్రింగ్ వచ్చింది.

"ఇల్లాంటి బ్రహ్మాండమైన వెదర్ ఇంట్లో కూర్చుని పాడుచెయ్యరాదు. ఎల్వుడ్ బీచ్‌కి పోయి కూర్చుందాం. అక్కడే లంచ్ చేద్దాం" అంటూ రంగస్వామి వచ్చాడు శంకరరావు సరేనన్నాడు. పళ్ళూ లెమనేడ్స్, బీర్‌బాటిల్స్ సాండ్‌విచెస్, మజ్జిగ అన్నం పుచ్చుకొని రంగస్వామి కార్లో బీచ్‌కి వెళ్ళారు. రంగస్వామి నిక్కరు వేసుకొన్నాడు. పార్వతికి నవ్వు వచ్చినా ఆపుకుంది.

బీచ్ నిండా ఆడామగా పడుకొనివున్నారు. ఆడవాళ్ళు అతి చిన్న బికినీలో వున్నారు. మగవాళ్ళు కట్‌డ్రాయర్లలాంటివి కట్టుకొన్నారు. అందరు వరసగా పడుకున్నారు. ఆడవాళ్ళ వీపులకి మగవాళ్ళు క్రీములు రాస్తున్నారు. "ఆ క్రీమ్స్ రాసుకొని ఎండలో పడుకుంటే వంటికి టాన్ వస్తుంది వీళ్ళకి తెల్లగావుంటే అసహ్యంగా వున్నట్టు బ్రౌన్‌గా వుంటే అందంగా వున్నట్టు లెక్క" అని చెప్పింది వనజ పార్వతితో.

మగవాళ్ళిద్దరు కాస్సేపు నడిచివస్తామని వెళ్లారు. లక్ష్మి, పార్వతి, వనజ కబుర్లలో పడ్డారు. చుట్టూ బోర్లాపడుకున్నవాళ్లలో కొందరు స్ట్రాప్ దగ్గర మాత్రం టాన్ అంటకపోవడమేం అన్నట్టుగా అవి కూడా వూడదీసి క్రీమ్స్ రాయించుకొంటున్నారు.

"లేకపోతే తెల్లచార మిగిలిపోతుందని" అంది వనజ పార్వతి చూపు అనుసరించి చూసి.

"రెండోవైపు ఏం చేస్తారుట ?" పార్వతి నవ్వుతూ అడిగి వయస్సులో వున్న పెళ్లికాని అమ్మాయితో అల్లా మాట్లాడినందుకు మళ్లీ సిగ్గుపడింది. వనజలో పార్వతి చూస్తాననుకొన్న సిగ్గు ఛాయలు లేవు.

"ఇంట్లోనే తంటాలుపడ్తారు. లేకపోతే జనసంచారంలేని బీచ్‌లకి వెళ్తారు." వనజ చెప్పింది.

"జనసంచారం లేనిచోట స్త్రీలు నగ్నంగా పడుకొంటే రౌడీలు వూరుకుంటారా ?" ఆశ్చర్యంగా అడిగింది పార్వతి.

"అంత దూరం వెళ్లేవాడు ఒంటరిగా అక్కడెవరో దొరుకుతారని వెళ్లరు. ఎవడిమటుకు వాడు వాళ్ల గర్ల్ ఫ్రెండుని తీసుకొనిపోతాడు. వాళ్ల కింకోళ్ల గురించి పట్టించుకొనే టైమ్ముండదు." వనజ చెప్తోంది. పార్వతి వింటోంది. లక్ష్మి మాట్లాడలేదు. ఆమె కిల్లాంటి విషయాలు మాట్లాడటం ఇష్టంలేదు. వనజ ఇల్లాంటివాటికేమి ప్రాముఖ్యత యివ్వకుండా సర్వసాధారణ విషయ లాగా మాట్లాడ్తుంది.

"మనం కూడా కొంచెం దూరం నడుద్దామా ?" అంది పార్వతి.

"పదండి నేను వస్తాను. బాబుని అమ్మ చూసిపెడ్తుంది. మనం పదినిముషాల్లో వచ్చేద్దాం" అంది వనజ

దారంతా జనం పడుకొనివున్నారు.




**( గత సంచిక తరువాయి )**

వేసంగికాలం వస్తే అడుగుతీసి అడుగువెయ్యటం కష్టంగా వుంటుందని చెప్పింది వనజ. దూరంగా అందమైన తెరచాపలుకట్టి, బోటింగ్ క్లబ్ మెంబర్ల పడవలున్నాయి. పార్వతికి నడవటం కూడా సిగ్గుగా వుంది. పడుకున్నవాళ్ళు చటుక్కున వాళ్ల భాగస్వామిని తమవైపుకు తిప్పుకొని తమకంతో కౌగిలించుకొని ముద్దు పెట్టుకొంటున్నారు. నడుస్తూ నడుస్తూ ఆగిపోయి ముద్దులు పెట్టేసుకొంటున్నారు. ఇదంతా తనకే ఇల్లా వుంటే వయస్సులో వున్న వనజకి చూడటానికెల్లా వుందో ! కాని వాళ్లు మాత్రం ఎవరి ధోరణిలో వాళ్ళున్నారు.

"వెనక్కిపోదాం" అంది పార్వతి.

"మా క్లాసులో అబ్బాయిలు అమ్మాయిలు లెక్చరర్ వెళ్లి లెక్చరర్ వచ్చే వ్యవధిలో ఆలస్యం అయిపోయినట్టు కిస్ చేసుకొంటారు పక్క పక్కనే కూర్చుని." వనజ అడక్కుండా వాళ్ల యూనివర్సిటీ కబుర్లు చెప్పింది. "ఈయన అల్లాంటి యూనివర్సిటీలో జేరారు ఏమౌతుందో !" అనుకొంది పార్వతి భయంగా.

వెనక్కివెళ్లి కూర్చున్నారు పార్వతి, వనజాను. శంకరరావు, రంగస్వామి రాలేదు. "ఈయన కళ్లకి విందు చేసుకొంటున్నట్టున్నారు" అనుకొంది పార్వతి బాధగా. "అయినా ఎవరూ కళ్ళు మూసుకొని నడవలేరుకదా" అని సర్ది చెప్పుకొంది.

"ఏమండి మీరు మొన్న వెళ్లిన స్కూలు ఉద్యోగం ఏమైంది ?" అంటూ ప్రశ్నించింది లక్ష్మి.

"వాళ్లకి చీర కట్టుకున్న నేను చాలా సెక్సీగా కనిపిస్తున్నానుట" అంది పార్వతి.

"అంతమాటన్నారా వాళ్ళు ?" ఆశ్చర్యపోయింది లక్ష్మి లక్ష్మి ఉద్యోగ ప్రయత్నం చెయ్యలేదు. అందుకని ఆమెకీ విషయాలు తెలియవు.

"ప్రపంచంలోకల్లా గౌరవం కలిగించే డ్రెస్సు చీర కదా ! చీర కట్టుకొని బొట్టు పెట్టుకొన్న స్త్రీని ఎవరుమాత్రం నీచబుద్ధితో ఎల్లా చూస్తారు ? మన చీర వెనకాతల ఎన్ని వేల సంవత్సరాల నాగరికత వుంది. అందుకనే ఈ వెస్టనర్స్ కూడా చీరలంటే యిష్టపడి కట్టుకొంటున్నారు. మన డ్రెస్సు వాళ్ల డ్రెస్సు కంటే గొప్పది కాకపోతే ఎందుకు వేసుకొంటారు?" అంది పార్వతి.

> **జరిగిన కథ — 1 :** కొత్త జీవితం గడపటానికి స్వదేశం నుండి ఆస్ట్రేలియా వెళ్లిన శంకరరావుని, పార్వతిని — రంగస్వామి, ప్రొ. బ్రౌన్‌లు సాదరంగా ఆహ్వానించి వాళ్ల ప్లాట్‌కి తీసుకువెళ్తారు. పార్వతి టీచర్ ఉద్యోగానికి ప్రయత్నించి నిరాశ చెందుతుంది.

"మరి మనలోకూడా చాలామంది పాంట్ సూట్స్, బెల్‌బాటమ్స్, ఫ్రాక్స్ వేసుకొంటున్నారు కదా ! కొంతమంది బాబ్ చేయించుకొంటున్నారు కదా నేను కూడా పాంట్ సూటే వేసుకొంటాను ఎప్పుడూ, దీని మాట ?" వనజ ప్రశ్నించింది.

"చిన్నపిల్లలకి రకరకాల దుస్తులపట్ల మోజుండటం సహజమేకదా ! కాని పెద్దవాళ్ల మాట నేనవేది."

"మనలో పెద్దవాళ్ళు చాలామంది విదేశాల్లో పాంట్ సూట్లు వేసుకొంటున్నారు, కన్వీనియంట్‌గా వుంటాయని. ఉద్యోగాలు చేసేచోట గౌరవంగా వుంటుందని."

"వీలన్నమాట ఒప్పుకుంటాను. గౌరవం అన్న మాట ఒప్పుకోను. మన చీరలో వున్న డిగ్నిటీ వాట్లలో లేదు. పోతే విదేశీ బట్టలంటే మనలో కొందరికి మోజు. వాళ్ల మాత్రం అల్లా డ్రెస్సవుతారు". పార్వతికి చిన్నప్పటినుంచి వంటబట్టిన మాటల ప్రభావంవల్ల.

"భలేవారు మీరు పార్వతిగారు" అంది వనజ.

పార్వతి మనస్సు చివుక్కుమంది. ఈ దేశంలో అందరు తన్ను సునువుగా పార్వా అనే పిలుస్తున్నారు. కాని తెలుగుపిల్ల తన్ని అక్కా అనో వదినా అనో పిలవకూడదా ? తన్ని పిన్నీ అనో అత్తా అనో పిలవటానికి వయస్సువార చాలదు. అల్లా పిలిస్తే తనకి బాధగా వుంటోంది. వయస్సులో ఉన్న పిల్ల ఆయన్ని బావా అని పిలవటం ఎబ్బెట్టుగా వుంటుంది. అనుకొన్నా అన్నా వదినా అని పిలవచ్చుకదా! అనుకొంది. ఆ పిల్ల అల్లా పిలిస్తే తనకి రంగస్వామి మామయ్య, లక్ష్మి అత్తయ్య, తన భర్తకి రంగస్వామి బాబయ్య, లక్ష్మి పిన్నీ అవుతారు. అది వాళ్ల కిష్టం వుండక పోవచ్చు. వాళ్లకి తమకి మధ్య అంత వయస్సు వారలేదు. ఈ వరసల్తో వచ్చిన బాధే ఇది. ఇరుపక్షాలకి నచ్చే వరుసలుండవు. కొంచెం కొత్తగా వున్నా ఈ పేరుపెట్టి పిలుచుకోడమే నయం. అలవాటుపడాలి అంతే అనుకొంది.

"ఏమిటాలోచిస్తున్నారు. నేను భలేవారు మీరని ఎందుకన్నానా అనా ? చూడండి మనలో కొంతమంది పాశ్చాత్యుల వస్త్రధారణలో అనుకరిస్తే అది మోజు, లేక వ్యామోహం అంటాం. అదే వాళ్ళు మనని అనుకరిస్తే భారతదేశపు పవిత్ర సంస్కృతి ఎవర్నైనా ఆకర్షిస్తుందంటాం. ఇంగ్లీషులో ఎక్సోటిక్ అంటారు. అంటే విదేశీ ఆరిజన్ వున్నదని. ఎక్సోటిక్ వాటి పట్ల క్రేజ్ సర్వసామాన్యం. మనకి వాళ్లపట్ల అయినా వాళ్లకి మనపట్ల అయినా" అంది వనజ నవ్వుతూ.

"పోనీ అల్లాగే అనుకొన్నా మన చీర గురించి అంత నీచంగా మాట్లాడటం ఎందుకు ? ఇది

మన పద్ధతి అనుకోరాదు ?'' అంది పార్వతి కోపంగా

''నేను మన మాగ్జైన్సు చాలానే చదువుతూ వుంటాను. కథలో ఎవరైనా మినీ ఫ్రాక్ వేసుకొని టీచర్ మగపిల్లల స్కూలుకి వెళ్లిందనుకోండి. వెంటనే ఇరుగమ్మ, పొరుగయ్య, హెడ్‌మాస్టరు చీర వంటినిండుగా కట్టుకురా అమ్మా అని సలహా పారేసి భారతదేశం ఆధ్యాత్మికంగా యెంత ముందున్న దేశమో విదేశీ వ్యామోహం యెంత చెడ్డదో లెక్చరిస్తాడు. మనది అనేదానిపట్ల అభిమానం, ఆపైన గౌరవం వుండటం సహజమే. ప్రపంచం అంతటా అవే వాల్యూస్ వున్నాయనుకోడమే తప్పు! మన గురించి మనమే చెప్పేసుకొని పైవాళ్లు మన గురించి అల్లాగే ఆలోచిస్తున్నారని అనుకోడం తమాషా. ఈ ఆస్ట్రేలియన్సువాళ్లు తెల్లవాళ్లయిన కారణంచేత వాళ్లు సుపీరియర్ అని, మనకికూడా వాళ్లు సుపీరియర్ అని తెలుసునని అనుకొంటారు. అల్లా మనం అనుకోమని తెలిసినప్పుడు నమ్మలేనట్టు చూస్తారు. ఇండియన్స్‌కి కూడా ఈ సుపీరియారిటీకాంప్లెక్సు ఎక్కువ.''

''ఏదైనా చీర సెక్సీ అనే విషయం చాలా అన్యాయం. ఇక్కడ యింతమంది ఆడవాళ్లున్నారు కదా ? ఒకత్తెకైనా వంటిమీద సరిగా గుడ్డ వుందా ? పరాయి మగవాళ్లు ఇంతమంది తిరుగుతున్నారన్న స్పృహ వుందా? ఆ హెడ్‌మిస్ట్రెస్ కూడా వీళ్లలో వుండేవుంటుంది'' అంది పార్వతి కోపం తగ్గక.

''వీళ్లకి ప్లేస్ అండ్ టైమ్ చాలా ముఖ్యం. బీచ్‌కి ప్రతివాళ్లు అల్లాగే వస్తారు. మొదట్లో మన ఇండియన్ బాయిస్ సూట్లు టైలు కట్టుకొని బీచ్‌కి వెళ్తూవుంటారు అమ్మాయిల్ని చూడటంకోసం వాళ్లని అందరు జూలో జంతువుల్ని చూసినంత వింతగా చూస్తారు. ఎందుకంటే యిక్కడ బీచ్‌కి వచ్చేవాళ్లంతా సన్‌బేతింగ్‌కో, సముద్రంలో స్విమ్మింగ్‌కో వస్తారు. అందుకని ఆ వేషధారణ అల్లా వుంటుంది. అందరు ఒకేలా వుంటే నలుగురితోపాటే. వీడు ఇంకోడి భార్యకేసి చూస్తే ఇంకోడు వీడి భార్యకేసి చూస్తాడు. ప్రతి స్త్రీ, తన భర్త ఇంకోళ్ల ఆకర్షణలో పడరాదని తనుకూడా ఆ విధంగానే ఆకర్షణీయంగా తయారవుతుంది. వాళ్లు పార్టీలకి వెళ్లినప్పుడూ అదే రూల్. కొన్ని పార్టీలకి డిన్నర్ సూట్ వేసుకోవాలన్న నిబంధన ఉంటుంది మగవాళ్లకి. అంటే ఎక్కడా అన్‌ఫెయిర్ కాంపిటీషన్ ఉండదు. ఆఫీసులో భర్తని మిగిలిన స్త్రీల నుండి రక్షించుకొనే అవకాశం లేదు. అందుకని ఆఫీసుల్లో ఉద్యోగాలు చేసే స్త్రీలు సెక్సీగా తయారై వెళ్లరాదు అనేది వాళ్ల సొసైటీలో ఓ కన్వెన్షన్. 'నేను లేనప్పుడు నువ్వు నా భర్తను ఆకర్షించను. నేను మరొకరి భర్తనల్లాగే ఆకర్షించను' అనేది, పూర్వం మనం ధర్మయుద్ధం అనేవాళ్లమే దాంట్లో రూల్సుంటాయి కదా, అల్లాగే ఈ ధర్మపు పోటీలో రూలు. అందుకనే వాళ్లు ఆఫీసుకు వెళ్లేటప్పుడు మెడ నుంచి తొడల వరకు ఒకటే బట్ట ముతకది వంటి కంటుకునేది కట్టుకొంటారు'' అని చెప్తున్న వనజకి అడ్డు తగిలి —

''వంటి కంటుకొని వంపులు స్పష్టంగా కన్పించే ఆ డ్రెస్సు సెక్సీ కాదా ? లాగూ కనిపించే అంతగా పొట్టిగా వేసుకొనే ఫ్రాకు సెక్సీ కాదా ? చీర మాత్రమే అయిందా ?'' అని పార్వతి అడిగింది.

''వాళ్ల డ్రెస్సు సెక్సీయే కాని ఎవరికి ? మన మగాళ్లకి. ఎందుకంటే ఏదైనా సెక్సీగా ఉండటం అనేది వాళ్లు దేనికి చిన్నప్పటి నుంచి కండిషన్ అయ్యారో దానిబట్టే ఉంటుంది.''




వాళ్లకి చిన్నప్పటి నుంచి బొడ్డు దగ్గర ప్రదేశం చాలా సెక్సీగా ఉన్నట్టు చెప్తారు. మీరు చుట్టూ చూడండి సింగిల్‌పీస్ స్విమ్మింగ్ డ్రెస్ వేసుకొన్నవాళ్లు ఆర్థడాక్స్ ఆడవాళ్లన్నమాట. టూపీస్ వేసుకొన్నవాళ్లు డేరింగ్ జాతి. సింగిల్ పీస్‌లో బొడ్డూ నడుమూ కనిపించవు. అదే మన దేశంలో ఆడదాని పొట్ట చూసి ఏ మగాడు ఎక్సైట్ అవడు. వాళ్ల కంచేత బేర్‌స్కిన్ తప్పించి ఫ్రాక్‌మీద కనిపించే కాంటూర్సుకి ఎవరూ చలించరు.

''ఈ దేశంలో యూనివర్సిటీ ఆడపిల్లలు ఎల్లాంటి విషయాన్నైనా నిస్సంకోచంగా చర్చిస్తారు. మా వనజకి కూడా ఏ విషయం గురించి మాట్లాడటానికైనా బిడియం సంకోచం లేవు. మీరు హడిలిపోతున్నారేమో ?'' అంది లక్ష్మి సవ్వటానికి ప్రయత్నిస్తూ. మరో తెలుగు వాళ్ల ముందర వనజ అల్లా మాట్లాడితే వాళ్ల మనస్సులో తన కూతురి గురించి ఎల్లా ఊహిస్తారో అన్న సంశయం పెట్టుకొని,

''ఆగమ్మా ! పార్వతిగారికి చీర గురించి కూడా చెప్పేసి నోరు మూసుకొంటాను నేను ఇంప్రెషనబుల్ వయస్సులో రావటంవల్ల వీళ్ల అలవాట్లంటే వ్యామోహం పెంచుకొన్నానని మీరనుకొంటున్నారేమో ? కాదు ! వాళ్లవి వాళ్లకి సహజం. మనవి మనకి సహజం అని అనుకొంటాను. మన గొప్ప సంస్కృతి చూసి అవతలి వాళ్లు మూర్ఛపోతున్నారంటే మాత్రం నమ్మను. ఎవరూ పోగా చూడలేదు కనక. మన చీర విషయానికి వస్తే, జాకెట్టుకి చీరకి మధ్య కనీసం జానెడు స్థలం నేకెడ్‌గా ఉంటుంది. మన రవికల మెడలు జానెడు లోతున ఉంటాయి. వీళ్లు ప్లంజింగ్ నెక్‌లైన్సు అని పార్టీలకు కట్టించుకునేవి

మనం నిత్యధారణ చేస్తాం. పైగా ఈ నైలాన్లు అవీ వచ్చాక వంటిపైన పవిటలోంచి లో కట్ జాకెట్ల మహిమవల్ల, మనం దాచుకొన్నది ఏమీ ఉండటంలేదు. పవిత్ర భారత నారీమణుల్లో చాలామంది వస్త్రధారణ ఇదే. ఇది చాలనట్టు అరగంట కొకసారి పవిటలు దులిపి వేసుకోడం ఇల్లాలు చేస్తుంటే ఇక్కడ మగవాళ్లు వెర్రెత్తి పోతారు. అందుకే గోల పెడ్తారు. బాబోయ్ చీర కట్టుకునే ఆడది వద్దంటూ'' అంది వనజ.

పార్వతి ఏదో అనబోతుంటే రంగస్వామి, శంకరరావు వచ్చారు. పార్వతి శంకరరావుకేసి చూసింది. వనజ చెప్పినట్టు శంకరరావు వెల్‌డ్రెస్‌డ్‌గా వచ్చాడు ఇండియాలో బీచ్‌కి వెళ్లిన అలవాటుకొద్దీ.

ఐస్‌బాక్స్‌లోంచి బీర్ బాటిల్స్ తీసి మగవాళ్లిద్దరు తాగారు. ఆడవాళ్లు లెమనేడ్లు తాగారు. ''శంకరరావుగారూ! పార్వతిగారికి మీరు మంచి టూపీస్ స్విమ్మింగ్ డ్రెస్ కొనండి. నేను ఈత నేర్పుతాను. నవంబరు వచ్చేసరికి బాగా వేడెక్కుతుంది, మెల్‌బోర్న్ మన క్లేటన్‌లో కూడా స్విమ్మింగ్‌పూల్స్ వున్నాయి. అందులో ఒకటి హాట్ వాటర్‌ది'' అంది వనజ.

''పారూ సరేనంటే నా కభ్యంతరంలేదు'' అన్నాడు శంకరరావు.

సాండ్‌విచెస్ తింటుంటే రంగస్వామి ''ఏదైనా మంచి ఉద్యోగం అయ్యేవరకు పార్వతిగారు ఫాక్టరీ ఉద్యోగం చెయ్యొచ్చు, ఎమ్మే చదివి కూలీగా పని చేయటమేమిటి అనుకోకపోతే. ఇక్కడ చాలామంది చేస్తారు. పైగా అక్కడ అంతా ఆడవారే వుండటంతో డ్రెస్సు బాధ వుండదు. వీళ్లచేత పాక్ చేయిస్తారు. వారానికి 35 నుంచి 40 డాలర్లదాకా యిస్తారు'' అని సలహా యిచ్చారు.

''ఆలోచిస్తాం'' అన్నాడు శంకరరావు.

నాలుగుగంటలకి యిల్లు చేరుకొన్నారు. బాబు నిద్రపోయాడు. పిల్లాడిని మంచంమీద పడుకోబెట్టి పొద్దున్న ఉతికారేసిన బట్టలు తీసుకురావటానికి వెళ్లింది. శంకరరావు కూడా వెళ్లాడు. సాయంత్రం అయ్యేసరికి గాలిసాగి చలివెయ్యటం మొదలు పెట్టింది. ''ఈ సెప్టెంబరంతా ఇల్లాగే వుంది, ఏం స్ప్రింగో కాని. వానెప్పుడు పడ్తుందో ఎండెప్పుడు వస్తుందో గాలెప్పుడు వీస్తుందో తెలియదు'' అన్నాడు శంకరరావు. బట్టలు ఆరినా గాలికి మంచుముద్దల్లా అయిపోయాయి. సూర్యుడు మాయమై ఓ గంటైందేమో బట్టలు ముట్టుకుంటే వేళ్లు కొంకర్లు పోతున్నాయి. శంకరరావు యింట్లోకి వెళ్లి ఇద్దరికి గ్లౌసు తీసుకువచ్చాడు అవి వేసుకొని ఇద్దరు చకచకా బట్టలు నిప్పారు. ప్లాస్టిక్ బాస్కెట్‌లో వేసుకొని ఇంట్లోకి తీసుకువెళ్లారు. చలి ఉధృతంగా వుంది. ''మెల్‌బోర్న్‌లో టెంపరేచర్ చాలా స్టీప్‌గా పడిపోతుంది'' అన్నాడు శంకరరావు ఎలెక్ట్రిక్ హీటర్ వేసి. ఒకటి పిల్లాడి పక్క దగ్గర పెట్టాడు. మరొకటి పార్వతి వంట చేస్తున్నచోట ఫ్లోర్‌మీద పెట్టాడు. వాళ్లుంటున్న ఇల్లు వెదర్ బోర్డు ఇల్లు. అంటే పొడుగాటి చెక్కపలకలు



చేర్చి కట్టిన ఇల్లు. బ్రిక్ లైనింగ్ ఇచ్చిన ఇళ్లు చలి, వేడి బాగా ఆపుతాయి. అద్దె ఎక్కువ. వచ్చేది వేసంగికాలంకదా అని రంగస్వామి వీళ్లకీ యిల్లు తీసుకొన్నాడు.

''అప్పుడే వీక్ ఎండ్ పూర్తయింది'' అనుకొన్నాడు శంకరరావు. నిన్నంతా వారానికి కావలసిన సరుకులు కొనుక్కొని షాపర్‌లో తోసుకొని వచ్చారు. తను షాపర్‌ని తోస్తే పార్వతి ప్రామ్‌లో బాబుని పడుకోబెట్టి తోసింది. మధ్యాహ్నం ఇద్దరు కలిసి వాక్యూమ్ క్లీనర్ పెట్టి కార్పెట్లన్నీ క్లీన్ చేసారు. స్టౌలు తుడుచుకొన్నారు. టాయిలెట్లు కడుక్కొన్నారు. ఇవాళ బట్టలుతుక్కున్నారు. రేపటి నుంచి మళ్లీ యూని (యూనివర్శిటీ). ఏమిటో ఈ జీవితం? ఇదేనా పార్వతి విదేశాల్లో వెలగబెట్టుకొందామని సరదా పడిన జీవితం!

''వంటైంది తిందామా?'' అన్న పార్వతి ప్రశ్నతో ఆలోచన్లకి అంతరాయం కలిగింది. భోంచేసేసరికి ఏడైంది. చెయ్యటానికి ఏమీ లేదు.

''ఓ టి. వి. అద్దెకి తెచ్చుకొంటే నాకు కొంత కాలక్షేపం'' అంది పార్వతి.



''నీకు ఉద్యోగం రానీ'' అన్నాడు శంకరరావు.

ఏడున్నరైంది. తోచక పక్కమీదకు చేరారు. ఎలెక్ట్రిక్ హీటర్లు ఆపేసాడు. మొదట్లో తెలియక అవి రాత్రంతా వేసుకొంటే డీ హైడ్రేట్ అయి దాహంవేసేది తరువాత రంగస్వామి చెప్పాడు అల్లా రాత్రంతా హీటర్లు వేస్తే పిల్లాడికి ప్రమాదం అని. పక్కంతా చల్లగా వుంది. పార్వతికి ఉద్యోగం వస్తే ఎలెక్ట్రిక్ బ్లాంకెట్స్ కొనుక్కోవాలి అనుకొన్నాడు. పార్వతికి ఉద్యోగం వస్తే కొనాల్సిన వస్తువుల లిస్టు పెరిగిపోతోంది. చలికి భార్యని దగ్గరగా తీసుకొన్నాడు. వెచ్చదనం చాలలేదు. ఈ వెధవ చలి దేశంలో భార్యమీద కోరిక కూడా రావటంలేదు చలికి అనుకొన్నాడు. అందుకే ఈ దేశస్థులు శుభ్రంగా తాగి వేడిగా వుంచుకొంటారు దేహాన్ని అనుకొన్నాడు. పార్వతికి ఉద్యోగం వస్తే ఇంట్లో షెర్రీ, పోర్టు, వైను, విస్కీ పెట్టుకోవాలి అనుకొన్నాడు.

బుధవారం 'ఏజ్' న్యూస్‌పేపర్లో ఒక దుస్తుల కంపెనీలో బట్టలు రాపర్సులు పాక్ చేసే ఉద్యోగాలున్నట్టు ప్రకటన వచ్చింది.

''ఇవాళ మీరు యూని కాస్త ఎగకొట్టి నన్ను ఆ ఫాక్టరీకి తీసుకువెళ్లండి'' అని అడిగింది పార్వతి.

''ఎమ్మే చదివి నువ్వు ఉద్యోగం చేస్తావా పారూ?'' అంటూ బాధగా అడిగాడు శంకరరావు.

''ఒక్క రెండు నెలలు చేస్తానండి ఈ లోపల నుంచి ఉద్యోగం రాకపోతుందా? అనవసరంగా బాధపడకండి'' అంది

''శంకరరావు చాలా నొచ్చుకొంటూ ఒప్పుకొన్నాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ప్రకటన రాగానే వెళ్లకపోతే ఎవరికో ఇచ్చేసాం అంటారు. అందుకని ఆ రోజు పార్వతిని తీసుకొని ప్రామ్ తోసుకొంటూ బస్‌స్టాండ్‌కి వెళ్లాడు. బస్సు వచ్చింది డ్రైవర్ దిగి ప్రామ్ లోపల పెట్టడానికి సహాయం చేసాడు టికెట్టు ఇచ్చాడు. బస్సు కదిలింది. ''జనాభా తక్కువగా ఉంటే జనంపట్ల అన్నిచోట్లా ఎంత శ్రద్ధుంటుందో కదా! మన దేశంలో పిల్లల్ని ఎత్తుకుని ఆడవాళ్లు బస్సులో నిలబడి ముందుకి వెనక్కి పట్టుతప్పి తూలుతూ ఉంటే చీమ కుట్టినట్టుంటూ [illegible] కదా'' అనుకొన్నాడు శంకరరావు.

దిగాల్సినచోట దిగి నడక మొదలుపెట్టారు. అక్కడికి ఫాక్టరీ ఒక ఫర్లాంగుంటుంది. శంకరరావు ప్రామ్ తోస్తున్నాడు. పార్వతి ఒక అడుగు వెనకపడింది. దార్లో కాలు మడతబడి పేవ్‌మెంటు మీద చతికిలబడింది. శంకరరావు దూరంనుంచి ''దెబ్బేం తగల్లేదుకదా!'' అని అడిగాడు.

ఇంతలో పక్కన నడుస్తున్న ఆస్ట్రేలియన్ చటుక్కున చెయ్యి పుచ్చుకొని నడుముమీద చెయ్యి వేసి లేవదీసి ''ఈ దేశంలో పేవ్‌మెంట్లు బాగుండవు దెబ్బ తగిలిందా? ఆర్యూ ఆల్‌రైట్?'' అని పార్వతిని అడిగాడు.

అతను చూసుకొని నడవాలని లెక్చెరివ్వలేదు. పార్వతి సిగ్గుపడే మాట ఏమీ అనలేదు పైగా తప్పంతా పేవ్‌మెంటుదిలా మాట్లాడాడు. అది వాళ్ల నాగరికత. ''ఏం అమ్మా ఎక్కడ చూస్తూ నడుస్తున్నావ్? బతకాలని లేదా?'' అని ప్రశ్నించటం మన నాగరికత. పార్వతి వెళ్తున్న అతనివైపు ఆరాధనగా చూసింది.

తను లేవదియ్యనందుకు శంకరరావు బాధపడ్డాడు అంతకంటేకూడా తన భార్యమీద చెయ్యివేసి పరాయి మగాడు లేవదీసినందుకు బాధపడ్డాడు.

శంకరరావు ఆగాడు. పార్వతి వచ్చి కలిసింది. ''ఇక్కడ మనుష్యుల ప్రవర్తన చూస్తుంటే ముచ్చటేస్తుంది'' అంది పార్వతి.

''నీ భర్త కూడా ఇంకో ఆడదాన్ని అంత జాగ్రత్తగా లేవదీసినరోజున కూడా నువ్వు ముచ్చట పడగలగాలి'' అన్నాడు శంకరరావు. పార్వతి జవాబు చెప్పలేదు.

ఫాక్టరీ దగ్గర శంకరరావు బయట నిలబడ్డాడు బాబుతో. పార్వతి లోపలికి వెళ్లి పావుగంటలో బయటకు వచ్చి, ''ఉద్యోగం ఇచ్చారు. రేపట్నుంచి ఎనిమిదికల్లా రావాలి. అయిదువరకు పని చెయ్యాలి. మధ్యలో ఒక గంట లంచ్‌బ్రేక్ వారానికి నలభై డాలర్లిస్తామన్నారు'' అంది.

ఆ విధంగా పార్వతి ఉద్యోగ జీవితం


మొదలైంది. పొద్దున్నే లేవటం తన భర్తకి లంచ్ పాక్ చెయ్యటం బాబుకి పాలుపట్టి ప్రామ్‌లో తోసుకుంటూ వెళ్లి బేబీసిట్టర్ జోనింట్లో దింపడం బస్సు ఎక్కి ఫాక్టరీకి పోవటం సాయంత్రం అయిదింటికి బస్సెక్కి అయిదున్నరకి బాబుని కలెక్టు చేసుకొని ఆరింటికి యింటికి చేరుకొని పంట మొదలుపెట్టడం, శనాదివారాలు వళ్లు విరగకొట్టుకోడం, రంగస్వామివాళ్లు తీసుకువెళ్తే కాస్సేపు కార్లో రైడ్‌కి వెళ్లటం ఇదీ కార్యక్రమం!

పాచి పని, పాకీ పని, కూలి పని చేస్తూ నెలకి నా జీతం పదహారువందల రూపాయలు మా ఆయనకి రెండువేలు అని మురిసిపోయేది పార్వతి. పొద్దున్న ఓ గంటసేపు, సాయంత్రం ఓ గంటసేపు మాత్రమే భర్త మొహం, పిల్లాడి మొహం కనిపిస్తోందని బాధపడేది పార్వతి. ఇదే విదేశీ జీవితం! ఇదో మోజు!

[ఇంకా వుంది]


కృష్ణ చతుర్దశి నాడు... కుంతీదేవి బ్రాహ్మణ పుణ్యాంగనలను దాన ధర్మములతో సంతోష పెట్టినది... రాత్రి పాండవులు సురాపానము చేసిరి
(గత సంచిక తరువాయి)
సురాపాన మైకమునకు భీముడు మాత్రము వశుడు కాలేదు- గాఢ నిద్రలో నున్న తల్లిని సోదరులను సొరంగము లోనికి చేర్చెను...
1-116
తరువాత భీముడు......
ఓ ఖనకుడా! పురోచనుని మందిరము నందు నేనే నిప్పంటించుచున్నాను. మేము క్షేమముగ తప్పించుకొంటిమని విదురులకెరిగింపుము
1-117
భీముడు దరికొల్పిన అగ్ని శిఖలు ప్రజ్వరిల్లి పురోచనుని తో సహా లక్క ఇంటిని కొన్ని క్షణములలో భస్మీపటలము గావించినది........
పాండవులు నిరపాయముగ తప్పించుకొనిరి, కాని నిద్రమత్తున నడువలేకుండిరి. అంత భీముడు తల్లిని, అన్నదమ్ములను ఎత్తుకొని ఆ అర్ధరాత్రమున అరణ్యప్రయాణము సాగించెను
హాస్తినాపురమున విదురుడు...
ఖనకుడా! పాండవులు నిరపాయముగ తప్పించుకొనిరి కదా?...
తప్పించుకొనిరి. ఆ సమయమున ఎవరో అభాగ్య స్త్రీ మాత్రము తన పుత్రులతో అరుగుల పై పరుండి అగ్నికి ఆహుతి అయినది. ఆ మరణించినవారు పాండవులు కుంతి అని పురప్రజలు అనుకొనుచున్నారు
1-118
పాండవుల మరణ వార్త విని ధృతరాష్ట్ర భీష్మాదులు, వృద్ధులు, విప్రులు చింతాక్రాంతులయిరి. విదురుడును ఏమియు ఎరుగనట్లు వారితో పాటు దుఃఖించెను. తరువాత పాండవులకు అగ్నిసంస్కారాది పరలోకక్రియలు గంగాతీరమున నెరవేర్చిరి.
అరణ్యమున. పాండవులు దీర్ఘప్రయాణము చేసి అలసి నిద్రించిరి. భీముడు మాత్రము మెలకువగ కాపలా కూర్చుని యుండెను.
[ఇంకా వుంది]
1-119

# భోజనం



దీపావళి కథలపోటీలో
బహుమతి పొందిన కథ



**అది కూరగాయల మార్కెట్టు. సుబ్బారావు సైకిల్ దిగి సంచి పుచ్చుకొని ఒక దుకాణం దగ్గర కూరగాయలను చూస్తూ నిలబడ్డాడు.**

వంకాయలు, బీరకాయలు, చిక్కుడు, గోరుచిక్కుడు, కారెట్, బెండకాయలు, బంగాళదుంపలు, క్యాబేజీ... కళ్లకు వింతో విందుగా, రంగు రంగుల దృశ్యంగా కనిపించాయి. కొన్ని కూరగాయలు బేరమాడి తీసుకున్నాడు. అతనికి క్యాబేజీ మీద మనసుంది. దాని ఖరీదు ఎక్కువని తెలిసి వూరుకున్నాడు. కానీ మనసు ఆగక ధర అడిగాడు.

'కిలో రెండున్నర బాబూ!' అంది కూరగాయలమ్మి.

'అబ్బో. ఒక కిలో కొంటే ఒకపూట కొస్తుంది. అంతంత మాత్రంగా (ఇంట్లో జనాభా అంతంత మాత్రమా మరి? — తల్లీ, తండ్రీ, ముగ్గురు చెల్లెళ్లు; ఇక పెళ్లాం, ఇద్దరు పిల్లలు). ఒకవేళ కొన్నా ఎవరూ తృప్తిగా తినడానికి వీలుండదు, వద్దులే' అనుకున్నాడు. కూరగాయల సంచీ సైకిల్‌కి తగిలించి సైకిల్‌స్టాండ్ తీసాడు.

'రెండుంపావలా చేసిస్తా, తీసుకెళ్లు బాబూ!' అంది కూరగాయలమ్మి.

మళ్లీ సైకిల్‌కి స్టాండ్ వేశాడు దృఢనిశ్చయంతో. క్యాబేజీ కొని సంచిలో వేసుకొని, సైకిల్‌మీద ఇంటికి చేరాడు. అప్పటికి ఆరుదాటి చీకటి పడుతోంది.

**రూ. 600 లు**
**బహుమతి పొందిన కథ**

'బాగా ఆకలిగా వుంది, తినడానికేమయినా టిఫిన్ వుందా?' భార్య సీతను అడిగాడు.

'రోజూ చేస్తున్నానా, ఇవాళ చేయడానికి. మీరెలాగూ ఏడుగంటలక్కాని ఇంటికి చేరుకోరు. ఎప్పుడైనా టిఫిన్ చేసినా, మీరొస్తారని ఎలా వూహించను? ఇంట్లో కూరగాయలు లేవని, ఇవాళ పొద్దుట మీతో దెబ్బలాడాను గాబట్టి, తెచ్చారు, ఇంటికి త్వరగా వచ్చారు.' అంది.

'సరే, ఈ పూటకి క్యాబేజీ వండు; త్వరగా' చొక్కా తీస్తూ అన్నాడు.

'వంటయింది, ఇంకా ఈ కూర చెయ్యడమెందుకు?'

'కూరగాయలు లేవన్నావు? ఈ సాయంత్రం కూరగాయలు తెస్తేనేగానీ వంట మొదలెట్టనన్నావు?'

'కూరగాయల కోసం నేను రోజూ బయటికెళ్లి తేవడానికి విసుగేసి మీతో అలా అన్నాను. నేనే కొన్ని కూరలు కొని తెచ్చాను లెండి.'

సుబ్బారావు మౌనంగా వున్నాడు.

'అప్పుడే మౌనం పాటించారు? అది కాదండీ, ఇంట్లో వసతే చూసుకోనా, బయటికెళ్లి కూరగాయలే తెచ్చుకోనా?'

సుబ్బారావు అలిగాడేమోనని సీత అతని దగ్గరికెళ్ళి సంజాయిషీగా అన్నది.

(సుబ్బారావు ముగ్గురు చెల్లెళ్ళు ఇంట్లో పనులు ఎక్కువగా ముట్టుకోరు. వాళ్ళు చదువుకోవాలి, అంతే! అది సుబ్బారావు జారీచేసిన ఆజ్ఞ)

'సరే, ఈ పూటకి ఏం కూర?' అడిగాడు.

'దొండకాయ'

'అబ్బ! అది తప్ప వేరే ఏం దొరకదా?' నీరసంగా అన్నాడు.

'ఏం చెయ్యమంటారు ? ఎప్పుడూ ఒకటే రకం కూరలు'

'ఇంట్లో ఎవరూ లేకుండా పోయారే?'

'పిల్లలు ఆడుకుంటున్నారల్లే వుంది. అత్తయ్యా, మామయ్యగారు డాక్టర్ దగ్గరికెళ్ళారు. ఇక మీ చెల్లాయిలు పక్కింట్లో కారప్స్ ఆడ్డానికి వెళ్ళినట్టున్నారు.'

సుబ్బారావుకి చిరాకేసింది. 'చదువుకోకుండా ఆటలేవిటి? పరీక్షల్లో మార్కులు తక్కువొస్తాయి. బొత్తిగా చదువు మీద శ్రద్ధ లేదు. వెళ్ళి నేను రమ్మన్నానని పిలువ్!' అన్నాడు విసురుగా.

సీతకి అతని కోపం అలవాటే. వున్నట్టుండి మనిషి మారిపోయి, కోపంగా అరుస్తాడని తెలుసు. అందుకే మౌనంగా ఆడపడుచులను పిలవడానికి కెళ్ళింది.

దొండకాయ కూర మనసులో కొచ్చి చికాకుగా వుందతనికి. చెల్లెళ్ళు ఇంట్లోకి రాగానే వాళ్ళమీద అరిచాడు. వాళ్ళకీ ఇతని కోపం అలవాటే. మారు మాట్లాడకుండా పుస్తకాలు తెరిచారు.

భోజనాలయ్యాయి. వంటగదిపని పూర్తి చేసి సుబ్బారావుని చేరింది సీత. అప్పటికి సుబ్బారావు మామూలైపొయ్యాడు.

'రేపు క్యాబేజి వండుతావా?' పక్క గదిలో వున్న వాళ్ళకు వినపడకుండా అడిగాడు సుబ్బారావు. 'వూఁ' అంటూ ముడుచుకొని పడుకుంది సీత. మా పిల్లలిద్దర్నీ సరిగా పడుకోబెట్టి, దుప్పటి కప్పి, తనూ పడుకున్నాడు సుబ్బారావు.

* * *

తెల్లవారింది. హడావుడి మొదలయింది ఇంట్లో. సీత వంట ప్రయత్నంలో వుంది. పెద్దవాడు స్కూలుకి తయారవుతున్నాడు. చిన్నవాడు గదిలో గెంతు లేస్తున్నాడు.

సుబ్బారావు గడ్డం గీసుకొని స్నానానికెళ్ళాడు. త్వరగా భోజనానికి కూర్చుందామని అతని ప్రయత్నం.

అతను స్నానం ముగించి గదిలోకి రాగానే ఓ కుర్రాడు పరుగెత్తుకుంటూ గదిలో జొరబడ్డాడు. 'ఏమండీ! మా అన్నయ్యకు ఫిట్స్‌లా వచ్చి పడిపోయాడు. మీరు త్వరగా రండి!' అన్నాడు.

సుబ్బారావు చేతికందిన బట్ట లేసుకొని బయలుదేరాడు. ఫిట్ వచ్చి పడిపోయింది అతని కొలీగ్. అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్ళి పరిస్థితులు స్థిమితపడేసరికి పన్నెండయింది. గబగబా యింటికి తిరిగొచ్చాడు. 'త్వరగా అన్నం పెట్టు. ఆఫీసు కెళ్ళాలి' అన్నాడు.

భోజనం వడ్డించింది. అన్నం, కూరా బాగా చల్లారిపోయాయి. హడావుడిగా తింటున్నాడు సుబ్బారావు. 'కూర ఇంకా లేదా?' అడిగాడు. అతనికి వడ్డించిన క్యాబేజీ చాలలేదు.

'ఇంకలేదు. అందరి భోజనాలయ్యాయి. ఇంకా ఏం వుంటుంది?' అంది.


'మరి నీకు?'

'పచ్చడి!'

* * *

సుబ్బారావు గవర్నమెంటులో సీనియర్ గుమస్తా. నిజాయితీపరుడు. నిక్కచ్చి మనిషి. అతనికి ఏడొందలొస్తాయి. అయినా చాలదు— ఇంట్లో జనాభా మూలంగా. సొంత యిల్లు గావడంచేత కొంతవరకు నయం. లేకపోతే నానా యిబ్బంది పడేవాడు. ఇంట్లో చాలా కాలంగా అతడు తృప్తిగా భోంచేసి ఎరుగడు. ఏది వండించుకుని తిందామనుకున్నా అతనికి కుదరదు. డబ్బు చాలక పోవడం ముఖ్య కారణం. తన ఒక్కడి తిండి తృప్తికోసం బోల్డు డబ్బు ఖర్చు చెయ్యడ మెందుకు అనవసరంగా అని తలపోస్తాడు. తండ్రి విషయంలో అతనికి ఈమధ్య అసంతృప్తి పెరిగిపోయింది. ఇంట్లో వీలుపడదు గాబట్టి, ఓ పూట హోటల్లో తృప్తిగా తిందామన్న తలంపు కలిగింది. జీతాలు తీసుకున్న రోజున ఖరీదైన హోటలుకు బయలుదేరాడు. దారిలో సీత జ్ఞాపకం వచ్చింది. పెళ్ళి కొత్తలో హుషారుగా తిరిగేవారు హోటళ్ళకూ సినిమాలకు. పెళ్ళిరోజు వస్తే పండుగ చేసుకొనేవారు. ఇంట్లో వుండకుండా తిరిగ్గా హోటల్లో భోంచేసేవారు. కాని సుబ్బారావుకి ఇద్దరు పిల్లలు కలిగాక, అతనికి ఈవూరు ట్రాన్స్‌ఫరయ్యాక, అతని తండ్రి రిటైరయ్యాక, పెళ్ళికి ఎదుగుతున్న చెల్లెళ్ళు వున్నారన్న వూహ వచ్చాక, వాళ్ళిద్దరూ ఇక అన్ని సంతోషాలకు, అనకట్ట కట్టేసుకున్నారు.

'నేనొక్కణ్ణే వెళితే సరదా వుండదు. సీతను కూడా తీసుకొస్తే ?' ఒక్కసారి అనుకున్నాడు. వెనక్కి తిరిగాడు వెంటనే. ఇంటికి దారి తీసాడు. దారి మధ్యలో మళ్ళీ అతనికి ఎన్నో ఆలోచనలు. 'సీతా, తనూ ఇంటినుండి రిక్షాలో బయలుదేరి ఆ ఖరీదైన హోటల్లో భోంచేసి, మళ్ళా రిక్షాలో ఇంటికి చేరుకునేసరికి అథమం పది పన్నెండు రూపాయలవుతుంది. తనూ, సీతా కాసేపు హోటల్లో కూర్చుని భోంచేసి వచ్చినందుకు పదిరూపాయలే అవుతుందను కుందాం. ఆ పదిరూపాయలతో నాలుగు రోజులకు సరిపడే కూరగాయలొస్తాయి. అయినా ఇంట్లో తల్లీ, తండ్రీ, చెల్లెళ్ళూ వుండగా, తామిద్దరమే బయటికెళితే అంత బాగుండదు కూడా' అనుకున్నాడు. దారిలో పిల్లలకు మాత్రం రెండు బిస్కెట్ పాకెట్లు కొని ఇంటికి చేరాడు.



# భోజనం

సుబ్బారావు సెక్షనుకి సూర్యారావు వొచ్చాడు. 'ఏరోయ్! ఎప్పుడొచ్చావ్! ఆఫీసు పని మీదా?' అడిగాడు సుబ్బారావు.

'అవునోయ్! రెండు ఫైళ్ళు తీసుకొని రావల్సివచ్చింది' అన్నాడు సూర్యారావు.

బ్రహ్మచారులుగా వున్నప్పుడు, ఇద్దరూ మంచి మిత్రులు. అప్పుడు సూర్యారావు ఎక్కువగా ఖర్చుపెట్టేవాడు, సినిమాలకు, షికార్లకు. సుబ్బారావుని ఎక్కువ ఖర్చు పెట్టనిచ్చేవాడు కాడు. చాలా దర్జాగా వుండేవాడు ఎప్పుడూ.

ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్నారు— తమ తమ పిల్లల గురించీ, సంసారాల గురించీ.

'సరే, మళ్ళీ వస్తాన్రా, పనిచూసుకొని' అంటూ వెళ్ళిపోయాడు సూర్యారావు.

సుబ్బారావుమళ్ళీ పనిలో మునిగిపోయాడు. తొందరగా పని ముగించుకొని ఇంటికెళ్ళి భోంచెయ్యాలి అనుకుంటున్నాడు. అర్జంటు పనివుండడంవల్ల ప్రొద్దుటే ఆఫీసుకొచ్చాడు భోంచెయ్యకుండా. మధ్యాహ్నం వస్తానని ఇంట్లో చెప్పాడు.

లంచ్ వేళకి సూర్యారావు తిరిగొచ్చాడు. సుబ్బారావు అప్పుడే లేచి ఇంటికెళదామను కుంటున్నాడు, అతని వాలకంచూసి సూర్యారావు అడిగాడు 'ఎక్కడికీ, లంచ్‌కా? నువ్వు ఇంటి నుండి మజ్జిగన్నం తెచ్చుకుంటావు గదా?'

'ప్రొద్దుట భోంచేసి రాలేదు. ఇప్పుడు వెళ్ళాలి!' అన్నాడు సుబ్బారావు.

'నేనూ భోంచెయ్యాలి. ఇప్పుడు అంత దూరం సైకిల్ తొక్కుకుంటూ ఏం వెళతావు? హోటల్లో భోంచేద్దాం పద!' అన్నాడు సూర్యారావు.

సుబ్బారావు జేబులో రెండు రూపాయిలు మాత్రమే వున్నాయి. కాస్త తటపటాయించాడు. హోటల్లో సూర్యారావే డబ్బిస్తాడని అతనికి తెలుసు. కానీ ఎందుకైనా మంచిదని మరో కొలీగ్ దగ్గర సూర్యారావు చూడకుండా, పది రూపాయిలు అప్పు తీసుకొని బయలుదేరాడు.

సుబ్బారావుకి చాలా ఆనందంగా వుంది ప్పుడు. చాలాకాలం... చాలాకాలం తర్వాత హోటల్లో భోం చెయ్యబోతున్నందుకు. తృప్తిగా తినొచ్చు అనుకున్నాడు.


భోజనం టిక్కెట్లు కొనడానికి సూర్యారావు పర్సు తెరిచాడు. సుబ్బారావు పూరికే వారించాడు, 'నేకొంటాలేరా!'

'నువ్వెందుకు? నేకొంటాలే!' అన్నాడు సూర్యారావు, సుబ్బారావు పది రూపాయల నోటు చేతిని పక్కకి నెట్టేస్తూ.

'భలేవాడివి. నువు నా గెస్టు— తూప్రా లొచ్చావు గదా' నవ్వుగా నవ్వుతూ తనచేతిని మెల్లగా వెనక్కి తీసుకుంటూ అన్నాడు. 'గెస్టు లేదు, గిస్టు లేదు!' అంటూ ఇంతకి ముందు రెండు మూడుసార్లు సూర్యారావే టిక్కెట్లు కొన్నాడు. కానీ ఈసారి మాత్రం పూరుకొని సరే, అలాగే కానీయ్! అన్నాడు. సుబ్బారావుకు చిన్న 'షాక్' తగిలినట్టయింది. ఏడు రూపాయలకు రెండు భోజనం టిక్కెట్లు కొన్నాడు. డైనింగ్ హాల్లో ఇద్దరూ కూర్చున్నారు.

సర్వరు ముందు సూర్యారావుకి అన్నం వడ్డించాడు. అతనికి వడ్డించేసరికి సుబ్బారావుకి మిగలలేదు. సర్వర్ అన్నం తేవడానికి లోపలికెళ్ళాడు. సుబ్బారావు కించిత్ సంతోషపడ్డాడు— తనకి అడుగు బొడుగు కాకుండా, ప్రత్యేకంగా అన్నం తేవడానికి సర్వర్ లోపలికెళ్ళి నందుకు.

అయిదు నిముషాల తర్వాత అన్నం పళ్ళెంతో వచ్చాడు సర్వర్. వేడివేడి అన్నం విస్తట్లో వడ్డించాడు. అన్నం ముద్ద ముద్దగా, జావగా వుంది. సుబ్బారావుకి నిజంగా కడుపు మండిపోయింది. 'ఏమిటీ అన్నం?' గట్టిగా అడిగాడు.




"కాస్త మెత్తబడి నట్టుంది సార్! మళ్ళీ తెస్తాను, ఓ పావుగంట ఆగండి' అంటూ లోపలికెళ్ళిపోయాడు సర్వర్.

"తినవోయ్! కాస్త చల్లారితే అదే బావుంటుంది" అప్పటివరకూ, ముద్ద నోట్లో పెట్టుకోకుండా సుబ్బారావు కోసం చేసివున్న సూర్యారావు అన్నాడు.

* * *

'సార్! ఇవాళ హోటల్ ద్వారకలో డిన్నర్ ఇస్తున్నాను. మీరు తప్పకుండా రావాలి' అన్నాడు కొత్తగా పెళ్ళి చేసుకున్న స్టెనోగ్రాఫర్, సుబ్బారావుతో.

డిన్నర్ అనగానే సుబ్బారావు మనసు ఆనందపడ్డది. 'ఎందుకోయ్ అంత ఖర్చు, టీపార్టీ ఇస్తే పోయేదిగా!' అన్నాడు — ఆఫీసులో అందరికీ డిన్నరిస్తే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచిస్తూ.

"అందరూ డిన్నరివ్వాలని పట్టుబట్టా రండీ! సరే అన్నాను".

సుబ్బారావుకి హుషారుగా వుంది. చక చకా పని ముగించాడు. సాయంత్రం ఏడు గంటలకు హోటల్‌కు చేరుకోడానికిఆఫీసులో అందరూ నిశ్చయించుకున్నారు. ఇంటికెళ్ళి మళ్ళీ హోటల్‌కి చేరుకోడం చాలా ప్రయాసతో కూడుకున్నది, అనుకుంటూ ఆఫీసు లోనే మొహం కడుక్కొని తయారయ్యాడు. అందరూ తలోక విధంగా బయలుదేరారు హోటల్‌కి. సుబ్బారావు తన సైకిల్ తీసాడు. అతని కొలీగ్ ఆనందరావు తన స్కూటర్ని బయటకు తీస్తూ అన్నాడు 'సైకిల్ ఇక్కడే వుంచరాదా, ఇద్దరం స్కూటర్‌మీద పోదాం. వచ్చేటప్పుడు తీసుకుందువుగాని నీ సైకిల్.'


ఇది చాలా బాగుంది! అనుకున్నాడు. సైకిల్ ఆఫీసులోనే వదిలి ఆనందరావు వెనక స్కూటర్ మీద కూర్చున్నాడు. అప్పుడు ఆరున్నర దాటింది.

స్కూటర్ స్పీడుగా పోతోంది. అప్పటికే ఆకాశంలోని మబ్బులు నల్లగా మారి చినుకులు పడడం మొదలయ్యాయి. రెండు నిముషాలకు పెద్ద వానగా మారింది. రోడ్డంతా బాగా తడిసి జారుతోంది. ట్రాఫిక్ హడావుడిలో ఏమయిందో ఇద్దరికీ తెలియదుగానీ, స్కూటర్ మాత్రం పక్కకి ఒరిగింది. ఇద్దరూ నేలను తాకారు. బట్టలు బాగా పాడయ్యాయి.

# "నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం."

## ఒక్క **కాంప్లాన్**

**మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.**




ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తి కోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రోటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

**కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!**

# సంపూర్ణమైనది

## **కాంప్లాన్** సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC-38-234 TEL

## భోజనం

'సారీ!... సుబ్బారావ్' అన్నాడు ఆనందరావు. వాళ్ళిద్దరూ డిన్నర్‌కి వెళ్ళలేరు.

* * *

సుబ్బారావు ఆఫీసర్ గారు కొత్త ఇల్లు కట్టుకున్నారు. గృహప్రవేశ సందర్భంగా సెక్షన్లో అందర్నీ భోజనానికి ఇంటికి పిల్చాడు.

సుబ్బారావుని మరెవరైనా ఆహ్వానిస్తే 'నాకు కాస్త పని వుంది, ఏమీ అనుకోకు (నాకు తినే ప్రాప్తంలేదు నాయనా, ఇలాంటి భోజనాలెన్నో దొరక్కుండా పోయినయ్) అని వుండేవాడు. కానీ ఆఫీసర్ అధికారంతో కూడిన ఆహ్వానం గాబట్టి వెళ్ళక తప్పదు అనుకున్నాడు. తనకి వెళ్ళడానికి యిష్టమే, కానీ ఏదీ, అడ్డు పడకుండా వుండాలికదా' అనుకున్నాడు.

రాత్రి ఏడు గంటలకి భోజనం అయితే, అందరూ ఆరు గంటలకే బయలుదేరారు. వాళ్ళతోపాటు సుబ్బారావు కూడా సైకిల్ వేసుకొని బయలు దేరాడు.

సైకిల్ మధ్యలో గాలి పోతుందేమో, పంక్చరవుతుందేమో— అనుకున్నాడు. కానీ, ఏ అడ్డంకీ లేకుండా ఆరున్నరకి ఆఫీసర్ కొత్త యింటికి చేరుకున్నాడు సుబ్బారావు. అప్పుడతనికి చాలా సంతోష మేసింది. ఇన్నాళ్ళకి తాను స్థిమితంగ కూర్చుని భోం చెయ్యబోతున్నాడు. ఇంకా ఏం, అడ్డం తిరగదు గదా, భోజనం విషయంలో? ఇంకా ఏం జరుగుతుంది? సురక్షితంగా ఇక్కడికి చేరుకున్నాం. కాసేపట్లో భోజనాలు ఏర్పాటు చేస్తారు. 'ఇక తినేయడమే' అనుకున్నాడు.

అయిదు నిముషాల తర్వాత సుబ్బారావుకి అతని కొలీగ్సు మరిద్దరికి ఆఫీసర్ దగ్గర్నుంచి కబురొచ్చింది. అందరూ ఆయన దగ్గరి కెళ్ళారు.


'మీకు పని జెపుతున్నానని ఏమీ అనుకోకండోయ్! మా బంధువు లబ్బాయిలొచ్చి వడ్డించడానికి రమ్మన్నాను. వాళ్ళింత వరకు రాలేదు... అవతల అందరూ వచ్చి కూర్చున్నారు. మరి, మీరు ఏమీ అనుకోకపోతే...'

'అబ్బె! అదేం లేదుసార్! మేంవడ్డిస్తాం!' అన్నాడు ఒకతను.

సుబ్బారావు వాళ్ళతోపాటు వడ్డన ప్రారంభించాడు, కాదనలేక. ఆఫీసరు గదా.



# మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైరుకు అవసరం
# విజయ్



పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైర్లకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.


మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17, విజయ్ 14-28-14, విజయ్ 24-24-0.

ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.

విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
**మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS




MFL-1517

'హాయిగా కూర్చొని తిందామనొస్తే, ఇదేం పని?' అనుకున్నాడు మనసులో బాధగా.

రెండు మూడు బంతులు లేచేసరికి

## భోజనం

తొమ్మిదయింది. సుబ్బారావు బాగా అలసి పొయ్యాడు. చేతులు లాగుతున్నాయి.

చివరకు భోజనానికి కూర్చున్నాడు తన కోలీగ్సుతోపాటు. సుబ్బారావు ముద్ద నోట్లో పెట్టుకుంటుండగా చిన్న కలకలం బయలుదేరింది. అందరూ భోజనాలు మించి

కంగారుగా లేచారు. సుబ్బారావు కూడా లేచాడు. కారణం! ఆఫీసర్‌గారికి చిన్న రకం గుండెపోటు వచ్చింది. రెండు రోజు ల్నుంచి ఏ శాంతి లేకపోవడం మూలంగా కాస్త నీరసంగా వున్నారు తప్పించి మరేం ప్రమాదం లేదు అని ఓ గంట తర్వాత వార్త తెలిసింది. అప్పటి వరకు సుబ్బారావు కూడా అన్నతిబయటే వున్నాడు. అతన్నూ, అతని కొలీగ్సూ భోజనం చెయ్యలేదని వేరే చెప్పనవసరంలేదు

* * *

'ఇదీ నా కథ! కడుపు నిండా తినడానికి నోచుకోలేదు. ఏడొందలు సంపా యిస్తున్నాను. ఏంలాభం? ఇంట్లో జనాభాతో ఎవరికీ తృప్తిగా భోజనం లేదు. ఒక కూరకంటే ఎక్కువ వండుకొని ఏం తినగాం ఈ రోజుల్లో. ఏదో కాస్త పచ్చడి తోనో, హడావుడిగ చేసిన కూరతోనో నాలుగు మెతుకులు తినడమే తప్ప, తృప్తిగా భోజనం చేసిన రోజే లేదు. డబ్బు పోతే పోయింది, ఇంట్లోనే ఏదైనా శుభ్రంగా వండించుకొని అందరం తృప్తిగా తిందామను కుంటే– చేతిలో పైసా వుండదు. పైసా వున్నప్పుడు ఏవేవో ఖర్చులు. నన్ను ఎవరన్నా భోజనానికి పిలిస్తే, అది వాళ్ళకే కీడు. జరుగుతోంది. హోటల్లో డిన్నర్‌కి నేమా మా స్నేహితుడూ స్కూటర్ మీద వెళుతూ క్రింద పడ్డాం. మొన్ననేమో మా ఆఫీసర్ గారికి గుండెపోటు లాంటిది వచ్చింది. ఇప్పుడెవరైనా భోజనానికి పిలిచినా, వెళ్ళ డానికి ముందు నేను భయపడుతున్నాను — వాళ్ళకి ఏదైనాకీడు జరుగుతుందేమోనని' సుబ్బారావు అన్నాడు.

అతని చిన్ననాటి మిత్రుడు శివరావు వింటూ కూర్చున్నాడు. ఇలాంటి విషయాలు శివరావుకు తప్ప మరెవరికీ చెప్పడు సుబ్బారావు. శివరావు మొన్ననే ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాడు.

'ఇప్పుడు ఇంకొకటికూడా అనిపిస్తోంది. రేపు పండక్కో, పబ్బానికో ఇంట్లో కాస్త ఘనంగా భోజనం ఏర్పాట్లు చేసుకుందా మనుకున్నా కూడా, ఏం జరగరానిది జరుగు తుందోనని బెంగ పట్టుకుంది. పోయిన జన్మలోనో ఈ జన్మలోనో ఎవడి నోటి దగ్గరి కూటినో, తెలిసో తెలియకో లాగే సుంటాను' సుబ్బారావు బాధగా అన్నాడు.

'నువ్వొట్టి, సెంటిమెంటల్ ఫూల్‌విరా!' ఒక్కోసారి నేనూ అంతేననుకో. ప్రతి విషయాన్ని అలా సీరియస్‌గా తీసుకొని బాధపడిపోకు. విపరీతంగా ఆలోచించకు. ఏవేవిటో అనవసరంగా ఊహించుకొని అనవసరంగా ఆందోళన పడిపోతావు' శివరావు అన్నాడు.

సుబ్బారావు మౌనంగా వున్నాడు.

నీ డబ్బుతో కూడా నువు తృప్తిగా భోంచెయ్యలేకపోతున్నావు. అటువంటి సందర్భాలు చాలా వున్నాయని చెప్పావు. ఈ విషయంలో ఏదో ఆని పెట్టుకొని వుంటుంది. నాకు తెలిసిన సిద్ధాంతి ఒకాయన ఈవూళ్ళోనే వున్నాడు. ఆదివారం నాడు నువ్వూ, మీ ఆవిడా మా ఇంటికిరండి. ఆయన దగ్గిర కెళదాం, మీ గురించి ఆయనతో చెప్తాను, ఏదైనా శాంతి చెయ్య వలసి వుంటుందేమో, చెద్దాపుగాని' అన్నాడు శివరావు.

* * *

సుబ్బారావు, సీత ఆదివారం నాడు సాయంత్రం శివరావు ఇంటికి బయలు దేరారు. శివరావు అతని భార్యా ఇద్దర్నీ సాదరంగా ఇంట్లోకి తీసుకెళ్ళారు. కొంత సేపటికి శివరావు అన్నాడు 'సిద్ధాంతిగారు పూళ్ళో లేరట. వీరు ముందే చెబుదామను కున్నాగానీ, వీలులేక పోయింది' అన్నాడు. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు.

'ఎలాగూ భోజనం వేళయింది- భో. చేసి వెళ్ళండి' అంది శివరావు భార్య.

'అబ్బె! వద్దండి' ఇద్దరూ మొహమాట పడ్డారు.

"పెద్దగా వంటలు ఏంచెయ్యలేదు లెండి. మాకోసం వండుకున్నదే! సర్దుకుందాం' అన్నాడు శివరావు, సీతతో మాట్లాడు తున్నట్టుగా.


భోజనాలకు కూర్చున్నారు. అక్కడ వంటకాలు చూసి సుబ్బారావుకి నోటమాట రాలేదు. రెండు రకాల స్వీట్లు, నాలుగు రకాల కూరలు, పప్పు, మంచి నెయ్యి, అరటికాయ బజ్జీలు...ఇంకా...ఇంకా...

సుబ్బారావు మరి వాటివంక చూడలేక పోయ్యాడు. తలెత్తి శివరావు వంక చూసాడు. అతను నవ్వుతున్నాడు. 'సిద్ధాంతి విషయం' అంతా అబద్ధం అన్నట్టుగా వుందతని నవ్వు. సుబ్బారావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి–మిత్రుడ్ని చూసి.

'తినరా! తిండి విషయంలో మొహ మాట పడకూడదు. తినాలని అనిపించి నపుడు తినేయడమే, ఎన్ని బాదరబందీ లున్నా. ఎన్నిచేసినా ఈ పొట్టకోసమే కదా!' అన్నాడు శివరావు.

సుబ్బారావు ఎంతో కృతజ్ఞతగా శివరావు వంక చూసాడు.

భోజనాలు నిర్విఘ్నంగా జరిగాయని చెప్పాలి. లేకపోతే ఎవరికైనా అనుమానం రావచ్చు.



కంగారుగా లేచారు. సుబ్బారావు కూడా లేచాడు. కారణం! ఆఫీసర్‌గారికి చిన్న రకం గుండెపోటు వచ్చింది. రెండు రోజుల్నుంచి ఏ శాంతి లేకపోవడం మూలంగా కాస్త నీరసంగా వున్నారు తప్పించి మరేం ప్రమాదం లేదు అని ఓ గంట తర్వాత వార్త తెలిసింది. అప్పటి వరకు సుబ్బారావు కూడా అన్నతిబయటే వున్నాడు. అతన్నూ, అతని కొలీగ్స్నీ భోజనం చెయ్యలేదని వేరే చెప్పనవసరంలేదు

* * *

'ఇదోయ్ నా కథ! కడుపు నిండా తినడానికి నోచుకోలేదు. ఏడొందలు సంపాయిస్తున్నాను. ఏంలాభం? ఇంట్లో జనాభాతో ఎవరికీ తృప్తిగా భోజనం లేదు. ఒక కూరకంటే ఎక్కువ వండుకొని ఏం తినగలం ఈ రోజుల్లో. ఏదో కాస్త పచ్చడి తోనో, హడావుడిగ చేసిన కూరతోనో నాలుగు మెతుకులు తినడమేతప్ప, తృప్తిగా భోజనం చేసిన రోజే లేదు. డబ్బు పోతే పోయింది, ఇంట్లోనే ఏదైనా శుభ్రంగా వండించుకొని అందరం తృప్తిగాతిందామను కుంటే- చేతిలో పైసా వుండదు. పైసా వున్నప్పుడు ఏవేవో ఖర్చులు. నన్ను ఎవరన్నా భోజనానికి పిలిస్తే, అది వాళ్ళకే కీడు. జరుగుతోంది. హోటల్లో డిన్నర్‌కి నేనూ మా స్నేహితుడూ స్కూటర్‌మీద వెళుతూ క్రిందపడ్డాం. మొన్ననేమో మా ఆఫీసరో గారికి గుండెపోటు లాంటిది వచ్చింది. ఇప్పుడెవరైనా భోజనానికి పిలిచినా, వెళ్ళడానికి ముందు నేను భయపడుతున్నాను — వాళ్ళకి ఏదైనాకీడు జరుగుతుందేమోనని' సుబ్బారావు అన్నాడు.

అతని చిన్ననాటి మిత్రుడు శివరావు వింటూ కూర్చున్నాడు. ఇలాంటి విషయాలు శివరావుకు తప్ప మరెవరికీ చెప్పడు సుబ్బారావు. శివరావు మొన్ననే ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాడు.

'ఇప్పుడు ఇంకొకటికూడా అనిపిస్తోంది. రేపు పండక్కో, పబ్బానికో ఇంట్లో కాస్త ఘనంగా భోజనం ఏర్పాట్లు చేసుకుందామనుకున్నా కూడా, ఏం జరగరానిది జరుగుతుందో అన్న బెంగ పట్టుకుంది. పోయిన జన్మలోనో ఈ జన్మలోనో ఎవడి నోటి దగ్గరి కూటినో, తెలిసో తెలియకో లాగేసుంటాను' సుబ్బారావు బాధగా అన్నాడు.

'మక్కోట్ట్, సెంటిమెంటల్ ఫూల్‌విరా!' ఒక్కొక్కసారి నేనూ అంతేననుకో. ప్రతి విషయాన్ని అలా సీరియస్‌గా తీసుకొని బాధపడిపోకు. విపరీతంగా ఆలోచించకు. ఏవేవిటో అనవసరంగా ఊహించుకొని అనవసరంగా ఆందోళన పడిపోతావు' శివరావు అన్నాడు.

సుబ్బారావు మౌనంగా వున్నాడు.

నీ డబ్బుతో కూడా నువ్వు తృప్తిగా భోంచెయ్యలేకపోతున్నావు. అటువంటి సందర్భాలు చాలా వున్నాయని చెప్పావు. ఈ విషయంలో ఏదో శని పట్టుకొని వున్నట్టుంది. నాకు తెలిసిన సిద్ధాంతి ఒకాయన ఈవూళ్ళోనే వున్నాడు. ఆదివారం నాడు నువ్వూ, మీ ఆవిడా మా ఇంటికిరండి. ఆయన దగ్గర కెళదాం, మీ గురించి ఆయనతో చెప్తాను, ఏదైనా శాంతి చెయ్యవలసి వుంటుందేమో, చెప్తాడుగాని' అన్నాడు శివరావు.

* * *

సుబ్బారావు, సీత ఆదివారం నాడు సాయంత్రం శివరావు ఇంటికి బయలు దేరారు. శివరావు అతని భార్యా ఇద్దర్నీ సాదరంగా ఇంట్లోకి తీసుకెళ్ళారు. కొంత సేపటికి శివరావు అన్నాడు 'సిద్ధాంతిగారు వూళ్ళో లేరట. మీకు ముందే చెబుదామనుకున్నాగానీ, వీలులేక పోయింది' అన్నాడు. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు.

'ఎలాగూ భోజనం వేళయింది- భోం చేసి వెళ్ళండి' అంది శివరావు భార్య.

'అబ్బె! వద్దండి' ఇద్దరూ మొహమాట పడ్డారు.

'పెద్దగా వంటలు ఏంచెయ్యలేదు లెండి. మాకోసం వండుకున్నదే! సర్దుకుందాం' అన్నాడు శివరావు, సీతతో మాట్లాడు తున్నట్టుగా.


భోజనాలకు కూర్చున్నారు. అక్కడ వంటకాలు చూసి సుబ్బారావుకి నోటమాట రాలేదు. రెండు రకాల స్వీట్లు, నాలుగు రకాల కూరలు, పప్పు, మంచి నెయ్యి, అరటికాయ బజ్జీలు...ఇంకా...ఇంకా...

సుబ్బారావు మరి వాటివంక చూడలేక పోయ్యాడు. తలెత్తి శివరావు వంక చూసాడు. అతను నవ్వుతున్నాడు. 'సిద్ధాంతి విషయం' అంతా అబద్ధం అన్నట్టుగా వుందతని నవ్వు. సుబ్బారావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి-మిత్రుడ్ని చూసి.

'తినరా! తిండి విషయంలో మొహమాట పడకూడదు. తినాలని అనిపించినప్పుడు తినేయడమే, ఎన్ని బాదరబందీలున్నా. ఏన్నిచేసినా ఈ పొట్టకోసమే కదా!' అన్నాడు శివరావు.

సుబ్బారావు ఎంతో కృతజ్ఞతగా శివరావు వంక చూసాడు.

భోజనాలు నిర్విఘ్నంగా జరిగాయని చెప్పాలి. లేకపోతే ఎవరికైనా అనుమానం రావచ్చు.





# కీర్తిశేషుల పోటీ!

మధ్యప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలు యిటీవల జరిగాయట. ఒక గ్రామంలో యీ ఎన్నికలలో యిద్దరు నిలబడ్డారట. వీరిలో ఒకరు గెలిచారట. ఇంతకూ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ గెలిచినాయన కీర్తిశేషుడట. అంత కన్నా అద్భుతమైన విషయమేమిటంటే ఆ నిలబడిన యిద్దరూ కూడా కీర్తిశేషులేనట. చనిపోయిన ఆ యిద్దరి పేర్లను నమోదు చేసి, ఆ వూరివాళ్ళు ఓట్లు వేసి వారిలో ఓ కీర్తిశేషుణ్ణి ఎన్నుకున్నారట. నా వెర్రిగాని.

## ప్రచారం కోసం!

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ హెల్మెట్ ష్మిట్ అనే ఆయనకు మంత్రజాలాలు, ఇంద్రజాలాలూ చేయడం వచ్చునట. తనకు వచ్చినట్టు ప్రజలకు నమ్మకంగా తెలిసేలాగ ఆయన ఓ ప్రదర్శన ఏర్పాటుచేసి, అందులో ఒక స్త్రీని నేలమీద పడుకోబెట్టి తన విద్యతో నేల మీంచి గాలిలోకి లేపి చూపారట. అసలు అనకేముంది! అంతా చప్పట్లు కొట్టివుంటారు.

## సరదా కోసం!

జగజ్జీవన్‌రామ్ సుపుత్రుడు సురేష్‌కుమార్ సుష్మ అనే ఆమె కలసిన రతి భంగిమల ఫోటోలు గుట్టా బయటికి వచ్చిన శుభసందర్భంలో అంతకు మించిన విశేషాలు మరన్ని బయటపడ్డాయట. తాము రతిక్రీడలోనుండగా ఆటోమేటిక్ కెమెరాతో ఫోటోలు తీసి, అనక ఆ ఫోటోలు చూసి ఆనందించడం ఆయనకు ఓ సరదా అని ఆ విధంగానే తాను, ఆయనా వివస్త్రలై రతిక్రీడలో నుండగా ఆయనే కొన్నిఫోజులు ఆటోమేటిక్ కెమెరాతో తీశారనీ సుష్మ అన్నదట. తన భార్య నొదిలి తనను వివాహం చేసుకుంటానని ఆయన తనకు మాటయిచ్చారని కూడా ఆమె అన్నారట. వీటితో దేశనాయకుల ప్రోగ్రెస్ చూస్తుంటే అబ్బున ఆనందించాలనిపిస్తోంది.

## కాంపౌండర్ ఆత్మహత్య

నామక్కల్లో ఒక ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్న 25 ఏళ్ళ మురప్పన్ అనే అతను మొన్న అయిదో తేదీనాడు నల్లులమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడట. అతనికి ఏ విధమైన బాధ, బాదరబందీ, కష్టాలు, నిరాశలూ ఏమి లేవట. ఇది నిజంగా ఆత్మహత్యేనా, లేక... అని పోలీసులు కూపీలాగుతున్నారట.

## టాక్సీడ్రైవర్ హత్య

నామక్కల్లో టాక్సీడ్రయివరుగా 22 ఏళ్ళ పరంధామన్ పని చేస్తున్నాడట. 4వ తేదీ ఓ యిద్దరు తిరుమలాడు వెళ్ళడానికి టాక్సీని బేరమాడి టాక్సీ ఎక్కారట. టాక్సీ పరుగుపెట్టి- తిరుమలాడురోడ్డులోపోతూండగా ఒకచోటవారు టాక్సీ ఆపమని, ఆపగానే ఓ తాడుతో అతని మెడకు ఉరిపోసి, బిగించి, చంపేసి, బురదలో ఆ శవాన్ని పాతిపెట్టుండగా ఆ దారిలో సైకిలు మీద పోతున్న ఓ పొందుడు చూసి మరింత వేగంగా సైకిలు తొక్కి కొంత దూరంపోయి, ఎదురొస్తున్న ఓ బస్సునాపి యీ విషయం చెప్పేసరికి డ్రయివరు, కండక్టరేగాక ప్రయాణీకులంతా ఉత్సాహం చూపారట. ఆ బస్సులు జనమూ ఆ చోటుకు వచ్చి హంతకుల్లో ఒకణ్ణి పట్టేశారట. రెండో అతను వీరొచ్చేలోగానే పారిపోయాడట.


ఫిల్టర్ కాఫీ సువాసన, చిక్కదనం
మేము ఇలా తీసుకెళ్లి...
...ఇందులో అలా చేర్చేసాం
రికరి®
ఇన్‌స్టెంట్
SPECIAL TUMBLER PACK
Ricory
INSTANT
A COFFEE CHICORY BLEND
ఇది నెస్‌కాఫీ ఉత్పత్తిదారులదే-ప్రపంచమంతటా కాఫీ నాణ్యత బాగా తెల్సినవారు.


# హైదరాబాద్ నోట్ బుక్

## పరిపాలనలో తెలుగుగోడు :—

శ్రీ వెంగళరావు కాలంలో రాష్ట్ర పరిపాలన తెలుగులో జరగడాన్ని ప్రోత్సహించడానికి అధికార భాషా కమిషనును నియమించారు. రెండు మూడు సంవత్సరాలలో రాష్ట్రమంతటా తెలుగులోనే పరిపాలన సాగుతుందని అందరూ భావించారు. ఈ కమీషను తొలిఅధ్యక్షులైన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య స్థానంలో అధ్యక్షులైన శ్రీ వందేమాతరం రామచంద్రరావు అక్టోబర్ 7న జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పినదాన్ని బట్టి చూస్తే ప్రభుత్వం ఉత్తర్వులను జిల్లా అధికారులు పాటించడంలేదని, జనం తెలుగు ఎడల సుముఖంగాఉన్నా అధికారులు సుముఖంగా లేరని తెలిసింది. తెలుగు మాతృభాష కాని అధికారులే మెరుగట. ఈ ఉత్తర్వుల అమలుకు ఆరుగురు ప్రాంతీయాధికారులను నియమించాలని, 2250 తెలుగు టైపురైటర్లు కావాలని, పాలన వ్యవస్థా పదకోశం సిద్ధపరచాలని శ్రీ రామచంద్రరావు రాష్ట్రప్రభుత్వానికి సూచనలు చేశారు.

## కొండపల్లి శేషగిరిరావు కొత్త టెక్నిక్ :—

మిత్రులు శ్రీ కొండపల్లి శేషగిరిరావును మూడున్నర దశాబ్దాలుగా చూస్తున్నాను. 1943లో శ్రీ అడవి బాపిరాజుగారి వద్ద తొలిసారిగా చూచిన ప్రసన్నత, భావుకత, సరసత కొంచెమైనా తగ్గలేదు. ఆయన ఏ వాదం వాసనా సోకని అచ్చటమైన కళాకారుడు. అసంఖ్యాక ప్రయోగాలు చేశాడు-తైలవర్ణాలతో, రంగుకణికలతో, నీటి రంగులతోను. కాళిదాసు శాకుంతలాన్ని ఏడు చిత్రాలలో అపూర్వరమణీయంగా దించాడు. ఇంతటి పరిణతితో కొత్తటెక్నిక్ కనుగొన్నాడు-నీటిరంగుల చిత్రణలో. సమానారేఖలేమీ లేకుండా, సరాసరి కుంచెతో, ఒకే లేపంలో టెక్స్చర్‌ను తీసుకురావడం ఈ కొత్తపద్ధతి. దీనికి చైనా, జపాను చిత్రలేఖన పద్ధతి మూలమంటారు. దీనికి 'హిట్ ఆర్ మిస్' (ఒకేదెబ్బతో పని జరుగాలి, లేకపోతేలేదు-తగిలితే తగులు తుంది, లేకపోతేలేదు.) పద్ధతి అని పేరుపెట్టాడు. వంటి వైవిధ్యాన్నిబట్టి కార్కశ్య సౌకుమార్యాలు, పిచ్ఛిలత్వరూక్షత్వాలు వస్తాయి. మూడు మాధ్యమాలలోను-తైలవర్ణాలు, కణికలు, నీటిరంగులలోను, సమర్థుడయిన వాడే నూతన పద్ధతిలో బొమ్మలు వేయగలడంటారు. ఈ మాటకు తార్కాణమే సెప్టెంబరు నాలుగవవారంలో మాక్స్ ముల్లర్ భవన్‌లో ప్రదర్శించిన ప్రకృతిచిత్రాలు. ఈ చిత్రాలలో శేషగిరిరావు మానవేతర స్థావర జంగమ ప్రకృతిని ఇతివృత్తంగాస్వీకరించాడు-రాతిగుండ్లు, మానుల మొద్దులు, పిల్లి, పందేలు, ఉడుత, ఎద్దువంటి చతుష్పాత్తులు, బాతులు, పక్షులు వంటి అండజాలతో మానవుల రాగద్వేషాలు, నిమ్నోన్నతాలు, తెలుపు నలుపులు చూపాడు. ఒకే లేపంతో చెట్లబెరడుల సంహతి (టెక్స్చర్) వివరాలు, పిల్లి ఒంటిమీది రోమాల వివరాలు, బాతు ఈకల రంగరేఖల వైశద్యం, కొండముచ్చుతోక రోమాల వివరాలు ఎలా వస్తాయా అన్నది ఆశ్చర్యకరం. ప్రదర్శనంలో 24 చిత్రాల్లో మానవ జీవితంలోని ఏవో రహస్యాన్ని తెలుపుతూ శేషగిరిరావు హృదయ గాంభీర్యాన్ని, భావనాశీలాన్ని, నూతన ప్రక్రియా పాటవాన్ని పరీవాహంగా ప్రవహింపచేశాయి.



పురావైభవం


54 సంవత్సరాల శేషగిరిరావు మరొక 54 సంవత్సరాలు కళాజీవితం గడుపుతూ, మరెన్నో నూతన ప్రక్రియలను కనుగొని కావ్య ప్రకాశకారుడన్నట్టు నియతికృత నియమరహిత, హ్లాదైకమయి, అనన్య పరతంత్ర అయిన నిర్మితిని కొనసాగిస్తారని విశ్వసిస్తున్నాను.

## ఉపశ్రుతి :—

థియేటర్‌లో నాటకం జరుగుతున్నది. మూసిన తలుపులవద్ద బందోబస్తుగా నిలుచున్నారు స్వచ్ఛంద సేవకులు. కొంచెం ఆలస్యంగా చేరుకున్నాను. "నాకు ఆహ్వానముందండీ. లోపలికి వదలండి" అన్నాను. "బాబ్బాబు కొంచెం ఆగండి. మీ ఒక్కరికోసం తలుపు తెరచామా, వందమందీ లోపలినుంచి బయటికి తోసుకొనివచ్చే ప్రమాదం ఉంది." అని ప్రతిమాలారు స్వచ్ఛందసేవకులు. నాటకంచూడడం మాని, విందూనిలబడ్డాను.

— తిరుమల రామచంద్ర












Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

